Regd No. N. 45 M. 3813

వెల ఒక అణా

102854

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౪ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥మార్గశిర శు॥ ౬ (౭-౩-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౯౮

★ ఉత్తర చైనాలో జపానుచర్య ★

★ ఇండోచైనా, థాయిలాండుల రాయబారాలు ★

ఘ. వ. యువరాజుగారికి అలిఘడు సన్మానము

అలిఘడు విద్యాపీఠంలో ఆసఫియారాజ వంశాభిమానము

ఘ.వ. బరారుయువరాజా గారు నవాబ్ సయ్యదు యార్ జంగుగారిని పరివారమును వెంటబెట్టుకొని అలిఘడుకు ప్రయాణమై నవంబరు 30వ తేదీ ఉదయము పదకొండు గంటలకు వారిని సన్మానించుటకు చాలమంది స్టేషనువద్ద చేరియుండిరి. అలిఘడు విద్యాపీఠపు ఉపాధ్యక్షుడు, వారికి స్వాగతమిచ్చవచ్చినట్లు, ఆవిద్యాపీఠపు కోర్టుసభ్యులను, జిల్లాఅధికారులను, హైదరాబాదు విద్యార్థిసంఘ ప్రతినిధులను యువరాజాగారికి పరిచయము చేసిరి.

విద్యార్థుల సన్మానపత్రము

విద్యాపీఠ విద్యార్థిసంఘమువారు యువరాజాగారికి సన్మానపత్రము నొకదానిని సమర్పించుకొనగా, దానికి సమాధానమిచ్చువారు ఆసఫియారాజవంశము, ముఖ్యముగా తమపూజ్యులైన తండ్రిగారు అలిఘడు విద్యాపీఠమందు మంచిఅభిమానము గలిగియుండిరనియు, అందువల్ల ఆ విద్యాపీఠమునుండి గౌరవముపొందుట తనకుఆనందదాయకమనియు చెప్పిరి. అలిఘడు ఉద్యమము భారతదేశమందేగాక ప్రపంచమంతటను విజ్ఞానమును వ్యాపింపజేసినందుకు భగవంతునికి కృతజ్ఞతను దెలిపి, యువరాజాగారు విజ్ఞానాభిలాషులు దూరప్రయాణమునైనచేసి అక్కడికివచ్చి, కళలు, సైన్సులు నేర్చుకొని పోవుచుండుటయే నిదర్శనమనిరి.

విద్యార్థులవల్లనే విజ్ఞానము, రాజకీయములు బలమును పొందగలవనియు, జాతులయొక్కయు దేశములయొక్కయు భావి భాగ్యవిధాన ప్రయత్నములను చేయు గొప్పవారలు విద్యార్థులనుండియే పుట్టుదురనియు చెప్పిరి.

హైదరాబాదు, బరారువిద్యార్థులసంఘము వారి సన్మానపత్రము

అలిఘడు విద్యాపీఠమందు చదువుచు హైదరాబాదు, బరారువిద్యార్థుల సంఘమువారొక సన్మానపత్రమును యువరాజాగారి కర్పించుకొనిరి. దానికి యువరాజాగారు సమాధానమిచ్చుచు, హైదరాబాదు బరారుల విద్యార్థులు ఆ విద్యాపీఠమందలి అన్నిశాఖలలో మంచిపేరు సంపాదించిరన్న సంగతియు, ఆవిద్యార్థుల సంఘము విద్యార్థులకు సేవసహాయము చేయుచున్న సంగతియు విని సంతోషించితిననియు, విద్యార్థుల మైత్రిని పోషించుటకై ప్రశంసనీయమైనయత్నము చేయుచున్న సంగతి వినియు, ఘ.ఘ.వ. ప్రభువుగారి సుతను, ఆసఫియా రాజవంశమునెడను ఆ సంఘమువారు తెలిపినభక్తిని శ్రీప్రభువుగారికి తెలియజేయుగలమనియు చెప్పిరి.

విద్యాపీఠవిమాన సంఘమువారి సన్మానపత్రము

విద్యాపీఠ. విమానసంఘమువారి కార్యనిర్వాహకవర్గమువారు ఆసంఘమునకు స్థాపనోత్సవము యువరాజాగారిచేచేయించి ఆసమయంలో ఒకసన్మానపత్రమునర్పించుకొనిరి. దానికియువరాజాగారు సమాధానమిచ్చుచు ఘ. ఘ. వ. ప్రభువుగారు విద్యాపీఠమునకు అభిమానముతోచేసిన సహాయమువల్ల ఆవిద్యాపీఠముచాలవృద్ధిచెందినదనియు, ఆఅభిమానముఇప్పుడు విమానసంఘమువారి సన్మానపత్రమందలి వచనాలలో ప్రతిఫలించుచున్నదనియుచెప్పిరి. ఈవిచారకరమైనకాలములో ఇస్లాంజాతులవారు, భారతీయ ముసల్మానులు తమకీపాటిపట్టున్నట్లు కోరకుండజాలరనిరి. సైన్యము

లుబాధించబడుచున్నపుడు, ప్రతిదేశము తనవిమానబలమునువృద్ధిచేసికొనుట చాలముఖ్యముగాభావింపుచున్నందున, అలిఘడు సంస్థవారీకార్యము ఆలోచనతోచేసినట్లేదనిరి. యువరాజుగారు మెచ్చుకొనిరి.

'డాక్టర్ ఆఫ్ లాస్' బిరుదప్రదానము

యువరాజాగారికి నవంబరు 30వతేదిన అలిఘడ్ విద్యాపీఠమువారు "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుదమునిచ్చిరి- యువరాజాగారు డిగ్రీనుస్తులలో వేదికకదకుగొంపోబడినపుడు పట్టప్రదానసభాసదులుకరతాళధ్వనులుచేసిరి.

బిరుదమునిచ్చుచు వైస్ ఛాన్సెలరు (ఉపాధ్యక్షుడు)గారు విద్యనుపాండిత్యమును పోషించుటను ఘ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి నిత్యముఖ్యలక్షణమనియు, భారతదేశవిద్యాభివృద్ధిచరిత్రలో ఉస్మానియావిద్యాపీఠముచాలప్రసిద్ధమైయుండదగలదనియుచెప్పిరి. ఘ-ఘ-వ- నిజాంప్రభువుగారు ఉదారవిరాళములనిచ్చి అలిఘడు సంస్థనేగాక భారతదేశములోను వెలుపలను ఇంకనుఅనేకసంస్థలనుపోషించినారనియు, శ్రీవారు అలిఘడు సంస్థకు ఛాన్సెలరుగా నుండుటకంగీకరించుటచే బలపడినసంబంధమును యువరాజాగారికిబిరుదము నిచ్చుకొని యింకనుబలపరచుకొనదలచితిమనియు వైస్ఛాన్సెలరుగారుచెప్పిరి.మరియు యువరాజుగారు టర్కీరాజవంశముతో సంబంధముచేసికొనుట వెనుకటికాలపు దేశాలలో మారదేశాలసంబంధమునుపెన్ని హితమైనదనిరి తుదను యువరాజాగారివంశము యొక్క ప్రఖ్యాతిచరిత్రమునుజ్ఞాపకముచేయుచు, యువరాజాగారికినుతనుజాపియు 'డాక్టర్ ఆఫ్ లాస్' బిరుదమునువారిచ్చుచున్నామని వైస్ఛాన్సెలరుగారుచెప్పిరి

ఉత్తమ శరీర బహుమానం

హైదరాబాదు(దక్కన్) బహిమన్ ౧ ఉత్తమమైన అంగాలు కండలుతిరిగినశరీరం, కలవారెవ్వరో వారికిబహుమానాలు యిమ్మునకు గాను వై.యం.సి.ఏ హైద్రాబాదువారు నిశ్చయించినారు. ఆట్టిమూడుబహుమానాలను రాజాబహదురు వేంకటరామారెడ్డి గారిచ్చుచున్నారు. ౧౪ డిసెంబరు నాడు నాంపల్లిలోగల వై.యం.సి.ఏ లోజరుగును వివరాలకు ఆఫీసు కార్యదర్శివద్ద తెలుసుకొనవలెను.

పురపాలకసభ్యుని ఎన్నికలు

(హాల్కా-అలిఫ్)

హైదరాబాదు (దక్కన్) బహిమన్ ౧ మాత్నీ హుసేను ఖాన్ గారి హల్కా-అలిఫ్ ను నాయకుడు మిస్టర్ నాన్ చందిచేసినసేవయెల్లరకు తెలిసినదే. వీరిపూర్వాపరముచెప్పనక్కరలేదు మేముమహమ్మదు అహమదుఖాన్ గారిని సభ్యునిగా నిలబెట్టితిమి. సదరుహల్కా-మహాజనులు వీరినే ఎన్నుకొందురని మానమ్మకము.

సం. రాజాబహదూర్
వేంకటరామా రెడ్డి గారు.
(మున్సిపలు పెద్దలు)

నాజీవిజయాలవల్ల కలిగేనష్టము

సంస్కారము నేది నశించగలదు

నై. జ, సర్. అక్బర్ హైదరిగారి రేడియో ప్రసంగము

"ఏవ్యవస్థయందు పరస్పరసహకారము ధర్మముగ నుండునో, ఏవ్యవస్థయందు నానాతెగలజనులును, నానాజాతులజనులును, నానాసంస్కృతులును, నానా వైదిధ్యాత్మిక ధర్మములకు ఒకరొకటకలిసియుండగలుగునో అవ్యవస్థయందు ఆ స్వేచ్ఛలన్నియు, వైరములన్నియు, అనుమానములన్నియు పోవునటులేని వైనతిం మను. ఆదినిజముగా మానవుని నాగరికత సరిగా వికాసముపొందినపుడు ఉండెడిస్థితి, ఆదియే మానవుడు మహత్తరమైన అభివృద్ధిపొందుటకు నిజమైనమెట్టు. అట్టి ఈ శ్రోతవ్యవస్థలో మానవుని మహోన్నత లక్ష్యమున కభిముఖమైన ఆధ్యాత్మికసంస్కృతిగల భారతదేశమునకు తగినస్థానము ఉండగలదు! అవ్యవస్థయందు. భారతదేశము గొప్ప ఆదర్శములు గలదనుటవల్లను, ఈదేశజనులు జీవితమును ఆధ్యాత్మికమును చేయగలవారగుటవల్లను. ఈదేశము మానవాభివృద్ధినాయకత్వము వహించువారిలో నొకటికాగలదు" అని పోయిన నవంబరు౩౦వ తేది ఘ-ఘ-వ-నిజాంప్రభుత్వ సభ్యులగు రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరిగారు హైదరాబాదు రేడియో స్టేషనునుండి బ్రాడ్ కాస్టు ఉపన్యాసములో చెప్పిరి.

"సంస్కృతియనగా నేమి?" అనువిషయమును గూర్చి హైదరిగారు ఉపన్యసించిరి- సంస్కృతి (ఇంగ్లీషులో కల్చర్) అనగా తమఅభిప్రాయమునునిర్వచించుచు హైదరీగారిట్లుచెప్పిరి-"ఏదేశములోగాని విజ్ఞానము, సైన్సు కళలు వృద్ధిపొందవచ్చును-కాని ఆదేశముయొక్క సాధారణప్రజల జీవితమందును, తలపులయందును దానిఅలవాట్లను ప్రేరేపించునవి విజ్ఞానము, సత్యము, రమ్యత, గొప్పపురుషార్థములుగాక ప్రాకృతములైన దేహాభిమానము, ధనవాంఛయునైనచో ఆదేశము ఒకవిధముగ నాగరికమని చెప్పదగియున్నను, ఆవిధముగ దేశము సంస్కారవంతమైనదని చెప్పజాలము"

"ఈదృష్టితో చూచినచో, ఈకాలపు నాగరికతవల్ల సాధించిన తెలివితేటలు, సైన్సుఅభివృద్ధియంతయు వస్తుసరళి వ్యవహారములక్రిందను, ఆత్మరహితమైన భౌతిక విషయాభిమానముక్రిందను, స్వార్థవిజయములకొఱకును మాత్రమే వినియోగపడుచున్నది కాబట్టి, ఈనాగరికత నిర్గారణగా ప్రాచీనశ్రీమునాగరికతకంటెను. అశోకుని లేక సముద్రగుప్తుని కాలమునాటి ప్రాచీన భారతదేశ నాగరికతకంటెను, అక్బర్ లేక షాజహాను కాలమునాటి మధ్యయుగపు భారతదేశ నాగరికతకంటెనుగూడ హీనమైనదనియే చెప్పవలెను.

"పూర్వులు తెలివిని, సద్వర్తనమును, సౌభాగ్యమును, ఆధ్యాత్మవర్తనమును పోషించుకొనుటయే ఈజీవితప్రయోజనమని తలచిరి. గ్రీసు, ఇటలీలు మొదలైనచోట్లకేకాక ప్రాచ్యమునిచ్చినవి-ఆసియా మరొక మెట్టుముందుకుపోయి జీవితమువ ఆత్మభావము గలిగిన ఆధ్యాత్మ భావసంపూర్ణతను ఉపకరించగల సాధనములనుగ మాత్రమే వానిని భావించెను-" అనిచెప్పి హైదరీగారు అజంతాచిత్రములు మున్నగువాటిలో ఈఉత్తమ భాగమునకు తగినట్లు చిత్రితములైనవని చెప్పిరి-వానిలో భౌతికవిషయప్రాధాన్యము లేదనిరి- గులాబ్ తాజ్ మహలును పరిపూర్ణతకు చిహ్నముగా, ప్రేమ శాశ్వతముగనుండునని దానికి నిదర్శనముగా నిర్మితిమైనదని శ్రీఅరవిందఘోషుగారి వ్యాఖ్యానవచనములను హైదరీగారుదెలిపిరి-

తర్వాత హైదరీగారు భారతీయుల ఆధ్యాత్మిక చింతనలో పొడసూపిన దోషాలు ఏమనగా జీవిత ముతో విదేశీయులపాలనకు దాసులుకావలసివచ్చెనను ఆక్షేపణకు సమాధానమిచ్చుచు భారతదేశములో అనేక సామ్రాజ్యములనిర్మాణవిచ్ఛేదనములు భారతదేశజనుల ఆహారశక్తి విదర్శనములను, పూర్వము ఇప్పట్లోవలె రైల్లు, టెలిగ్రాములు మున్నగునవిలేనందువల్ల భారతదేశమంతయు ఒకరాజ్యముగానుండలేక విచ్ఛిన్నమై ఇతరులకు లొంగెననిరి. ఇప్పుడువరలస్వాతంత్ర్యమునిచ్చి, తమఅభిప్రాయప్రకారము ఆధ్యాత్మిక సంస్కృతి ప్రవస్థాపితమగునో మానవోద్ధరణలో ఈదేశమువల్ల ఎంతయో పనిజరుగగలదనిరి.

కాని ఇట్లుజరుగుటకు ఇప్పుడు నాజీజర్మనీవంటి ఘనము విఘాతముకలిగించునేమోయనుభయము కలుగుచున్నదనిరి. పురుషులపరిపూర్ణత్వము కామతృప్తిచేగాక ఆత్మతృప్తిచేకలుగుననియు, జర్మనులు అవిధముగా తృప్తిపడక తుదకుబ్రతుకుటకు చాలినంతచోటుకావలెనను, ఇతరులకుబ్రతుకుటకొలసినంతచోటుకూడయీనకుంజూడనుచున్నారనియు, ఆత్మవర్తిత్వఘూతానియను సిద్ధాంతమును నిర్లక్ష్యముచేసి జర్మనులు బలవంతునిదే అధికారమనుమార్గమునవలంభించినారనియు, ఈవిధంగా జర్మనులపద్ధతి నిజమైనసంస్కృతికి విరుద్ధంగానున్నదనియు హైదరిగారుచెప్పిరి. కాబట్టి నాజీలుప్రపంచమునకంతటికిఅధికారులగుచో అట్టిసంస్కృతినశించి, అంధకారమావరించగలదు. అమహోపద్రవమునుండి ప్రపంచమునుతప్పించవలెనన్న ప్రపంచదేశము లన్నియు కలిసి యుద్ధము అరాచకత్వములేకుండ చేయగలిగినట్టి ఒకవ్యవస్థను బద్ధములుకావలెననిరి. ఆవ్యవస్థయెట్లుండవలెనో అరవిందఘోషుగారివ్యాసములోనిమాటలలోనే హైదరీగారు తెలిపిరి "ఏవ్యవస్థయందు మానవులు తమసహజ దేశ, జాతి, సంస్కార, సౌకర్యవిభాగములనుబట్టి తమకిష్టమువచ్చినట్లు సముదాయములుగచేరి నివసించుటకువీలుండునో, అట్టిసముదాయ విభాగము వైరిస్పర్ధాటికంటె ఎక్కువ హింసాత్మకములైన చారిత్రిక కారణములసంఘటితములను స్థిరపరచునదిగాని బలకత్తరమువైనజాతుల స్వార్థకలుషిత వాంఛలనుతీర్చునదిగాని కాదో-అవ్యవస్థ మానవులసేవముచేయుటకు ఆదర్శప్రాయమైనది" అని అరవిందఘోషుగారు చెప్పియుండిరి

రైఫిల్లదొంగలు

కపుర్తలలో ఒకబ్యాంకుసు గృహములో ౮ మణుగుల వెండి, కొన్నిపందల తులాలబంగారము అపహరించబడెను. మొత్తము వాటివిలువ రు ౫౦౦౦౦ రూపాయలు కోరకున్నముపెట్టి యుంటి దొంగలుగా ౩౦ గార్డుము కండియున్న యునుపపెట్టెలను రైఫిళ్లతో పగులగొట్టి దోచుకొనిరి.

గుల్బర్గాలో ప్లేగు

గుల్బర్గాలో ౧౫తేథాదానుండి ౧౭వరకు హజ్రత్ ఖాజాబందానవాజ్ యొక్క ఉర్సు జరుగును. కాని గుల్బర్గాలో ఇప్పుడు ప్లేగువ్యాపించినది. అందుచేత ఉరుసుకుపోవువారు టీకాలు వేయించుకొనవలెను.

శ్రీ బి ఘ త భా గ వ తు లు

ఇందిరాదేవిగారు, ఎం. ఏ.

శ్రీసతి నందగిరి

"అకూచిపూడివాళ్లా! ఓ! మా వూరికికూడా వచ్చారు" అంటూ ప్రతి తెనుగుబిడ్డ, ఆంధ్రదేశంలో ఏమూలనువున్నసరే, కూచిపూడి భాగవతులువచ్చారంటే ఊళ్లో పిల్లలదగ్గరనుండి ముసలివాళ్లవరకు హడావిడే, ఉత్సాహమే. పట్నవాసాలల్లో పుట్టిపెరిగిన మనకు వీటితో ఎక్కువ పరిచయంలేక పోవుటవల్లనా ఏదోనిర్లక్ష్యంగా ఉంటుంది. కాని పల్లెటూరిప్రజలకు ఈభాగవతాలేఅన్నివిధాల ఆనందం సమకూర్చేవి. వాళ్ళ "భామకలాపం" ఒళ్ళు పులకరింపచేస్తుంది. వాళ్ళ"గొల్లకలాపం" వేదాంతవిజ్ఞానాన్ని బోధపరుస్తుంది. నిరుపమాన నాట్యకళా కౌశలము వాళ్ళసొమ్ము.

"సారథి"వాళ్ళ రైతుబిడ్డలో కూచిపూడి బ్రాహ్మణుని నాట్యకళానైపుణ్యం విశదంగా బోధపడుతుంది. కూచిపూడి భాగవతులతో పరిచయంలేనివాళ్ళకు మాటమాటకు అభినయం.

"ఇన్నాళ్ళకు లేగాదమ్మా మాచిన్ని కృష్ణుడు! ఎన్ని నేర్చినాడమ్మా" అన్న నుడుగుయొక్క అభినయం ఎంతపరిపూర్ణంగా ఉంటుందంటే పాటపాడకున్నప్పటికీ అభినయంవల్లనే అర్థంచక్కగా స్ఫురిస్తుంది.

ఈభాగవతాలు బ్రాహ్మణులసొమ్ము. అందులో ఈకూచిపూడివాళ్ళంటే లోకోత్తర ప్రఖ్యాతి. బొమ్మవాళ్ళుకూడా అనుకారులు. వాళ్ల ఉచ్చారణ స్వచ్ఛంగా ఉండదు. నాట్యంకూడా వీళ్లతరువాతదే. అసలు ఈకూచిపూడి అనేది బెజవాడదగ్గర చిన్నపల్లెటూరు. ప్రకృతిసౌందర్యములో లీనమై ప్రశాంతంగా కృష్ణానది చల్లటి మాపుల్లో శివయాత్రలు సాగిస్తారు అపల్లెప్రజలు. ఊరిమధ్యనే నటరాజదేవాలయముంటున్నది. కృష్ణలో స్నానమాడి హాయిగా చక్కని పాటలుపాడుతూ ఒళ్లుమరచి నాట్యంచేస్తారు. ఆనటరాజదేవాలయములో జీవితంలో కనీసం ఒక్కసారయినా నటరాజుముందర నాట్యం చేయనిదే ఆ క్షణాలు తీరవని ఆప్రజలనమ్మకం.

ఈభగవతనాట్యం వీళ్లసొత్తుగావటానికొక కథఉన్నది. కూచిపూడిలో సిద్ధప్ప అనేయువకుడు సంపన్నుడులేకుండా, ఊరిమీదతిరిగేవాడు తల్లిదండ్రులేకాక అపూరంతాకూడా అతనిని అపహ్యంచుకునేవారు. దానితో మనస్సునొచ్చుకొని ఎవరికీ చెప్పకుండా ఎక్కడికోలేచిపోయి అన్నిశాస్త్రాలలో ప్రవీణుడయి తనస్వస్థానానికి మరలివచ్చాడు. అప్పుడు యోగిసిద్ధప్పఅయ్యాడు అతడే భరతనాట్యం తనదేశస్థులకు నేర్పించి కూచిపూడిలో నటకాగ్రేసరులను తయారుచేశాడు. ఈనాటి ఈకీర్తిప్రతిష్ఠలన్నీ అతనికిచెందుతాయని చెప్పుకుంటారు.

భగవంతుడిలీలలను ప్రదర్శిస్తారుగనుక వాళ్ళకు కూచిపూడివారికి భాగవతులని పేరువచ్చింది. కాని వీళ్లు మూడురకాలుగా ఉంటారు. నటులు, పగటివేషగాళ్లు, కథావాచ్యాసులు. నటులయినవారు తమతమపరివారసహితంగా ఊరూరుతిరిగి భాగవతాలు ఆడతారు. సాధారణంగా మన్నపురాణాల్లోనికథలే వీళ్లుతీసేది. నాట్యానికి సంగీతానికి ఉన్నంతప్రాముఖ్యం కథకుండదు. కనుక కథసాక్షిగానడపడు. తెల్లవారుతుంది పూర్తిగా భాగవతం ముగిసేటప్పటికి.

రెండోరకం పగటివేషగాళ్లు ఆకాలంలో వీళ్లకుచాలా ఆదరణఉండేది. అన్నిరకాలవేషాలు వేసి అసందర్భప్రమాటలతో నవ్వించటం వీరి ముఖ్యోద్దేశం అంతేకాకుండా ఇవ్వాళటి సి-ఐ-డీలవలెనే వేషంతో కొత్తముఖంగవచ్చి జేబులోనుండి నోటుబుక్కు పెన్సిలు తీసి "ఆప్కానామ్? బాప్కానామ్" అడిగి వ్రాసుకోటంకాకుండా తమయుక్తితో వేషాలతో ఆ రాజ్యతంత్రాలలోకూడా చేయికలగజేసుకునే తెలివితేటలుండేవాళ్లు.

మూడవరకం ఆటవాళ్ళకభినయంనేర్పటానికి వీళ్లకు ఏకాంతమును భాగవతులగుంపును వెంటపాటకులనేపేరుతో వెంబడిస్తారు. పాటకు అనుగుణంగా తాళంవేయుటం. కొన్నిసార్లు ప్రదర్శనయోగ్యంకాని సంఘటనలను చెప్పటవీళ్లపని. ఆటవాళ్లకు నేర్పించేవి భామకలాపంగొల్లకలాపం ఈరెంటికి కథానాయకుడు శ్రీకృష్ణుడు నాయిక సత్యభామ. భామకలాపంలో నాయికానాయకుల ఎడబాటు విరహంఉంటాయి. తాను వయస్యపాత్రవహిస్తూ సందర్భానుసారంగా హాస్యంపోషిస్తూఉంటాడు గురువుగాఉన్న ఆబ్రాహ్మణుడు.

భాగవతులస్టేజి చాల సామాన్యముగా ఉంటుంది. ఒక్కపరదాతో ఎంత నాటకమయినా ఆడేస్తారు. వాళ్ల నాట్యభంగిమం పరదాలేలోపంతీరుస్తవి. పందిళ్లువేసిన విశాలబయలుప్రదేశం వీరిథియేటరు టిక్కటుపేచీ లేదు గనుక ఊరిప్రజఅంతా క్రిక్కిరిసిపోతారు, సినిమాకువెడితే ఎవరిఆరణాలు వాళ్లు పెట్టుకున్నట్లు కాక ఊళ్లో చేయినిండుగా ఉన్నవాళ్లు ఆడిస్తారు. అంటే అహాటేఖర్చుగాక ఏదో యథాశక్తిగా ముట్టచెప్తుతారు భాగవతం ఆడినవాళ్ళకు. రాగాలు తెలిగించేవాళ్లు తెలుసుకోరు. మృదంగముతప్పవీళ్లువే వాద్యాలు. కథను, ఇద్దరు వెనుక పాటగా పాడుతారు నటుడుకూడా రసాభినయంతో పాడి అర్థము చెప్పుతూ ఉంటాడు. కథ విసుగురాకుండా మధ్యమధ్య హాస్యంతోపాటు, ఆధ్యాత్మరామాయణ కీర్తనలు, శ్రీగోవింద ఇష్టపదులు, తరంగాలు, మువ్వగోపాల పదాలు పాడుతారు.

వీళ్ళ అలంకారాలు అన్నీ ప్రాచీనపద్ధతిని ఉంటవి. ఒంటిమీదబంగారం తూకంతోనే వ్యక్తుల స్థానము (Social standerd) ఆధారపడి ఉంటే ఆకాలంలో భామ వేషానికి లెక్కలేనన్నినగలు అడ్డబొట్టు, రాగిడి, చంద్రవంక, నాగరము మొదలయినవి. బట్టలుకూడా సాధారణంగా ప్రముఖ వేషాలకు జరీబూటాలవి వాడుతారు. మొత్తంమీద వాళ్ళవేషం మనలను ఆకర్షించవు; లోటుగా ఉన్నాయనిపిస్తుంది. అందు

చెవుల పొప్పడకాయ

జాలిగామ, సైం౧౨

సిద్ది పేటతాలూకాలోని మాజాలిగామ గ్రామములో శ్రీ దేశముఖుగారిగృహవిహారాంగణములో ఒకపొప్పడచెట్టుకలదు. ఆ చెట్టుకు ఒకపొప్పడకాయ విచిత్రరూపముగా అగుపడగానిని మాగ్రామపూజారియగు శ్రీయుతనరహరి శాస్త్రిగారుకుమారుడగు నర్సయ్యతెంపిఏదియుతోచక నాకుతెచ్చిచూపెను. దానిని పరీక్షించి చూడగా రెండుచెవులు ముఖముపూర్తిగా ఏర్పడియుండెను. ఇట్టిదిల గోరకేలల అనుటకు సంకోచమేమియును లేదు. ఈరోజుమాపురవాసులందరుయిదివింతమని చూచుటకు గుమిగూడిరి. వారందరు ఇట్లు కాయుటకుయేమికారణమో యని ప్రశ్నించువారేకాని సమాధానము చెప్పువారెవరును లేరైరి.

జాలిగామ నివాసి
టి. వెంకట్రావు.

పాఖాల రైతుల దుస్థితి

(ఒ. వి.)

నర్సంపేట, సై ౨౬

పాఖాలతాలూకా, ఓరుగల్లుజిల్లాలోచేరి ఆరణ్యమావరించియున్న ప్రదేశము. ఇక్కడి రైతులు క్లిష్టపరిస్థితులలో జీవించుచున్నారు. నేటికి రమారమి ౧౫సంవత్సరములనుంచి యిక్కడి పంటలుపూర్తిగ పండుటలేదు రైతులనేక కష్టాలనుభవించుచు పిత్రార్జితమయియున్న వెండి బంగారునగలు, అమ్మవలసినస్థితి, భూములమ్మకముస్థితివచ్చింది.

నయామయులు ప్రభుత్వమువారు కొన్నిచట్టములు రైతులసౌకర్యార్థం తమ సంస్థానములో ప్రవేశపెట్టుటకు అమోదించినారు. కాని ఈ చట్టములు కొందరిరైతులకనుకూలము మరికొందరిరైతులకనుకూలపడవు. ౫౦౦రూపాయిల శిస్తుకట్టురైతులకున్ను అంతకుతక్కువచెల్లించేవారలకేఅనుకూలము. గతిమాల్నప్రజలగతియేమికావలయును!

మరియు ప్రభుత్వంవారు రుమాజరిఅయితే సం॥ నూటికిరెండురూపాయిలగిర్వీవడ్డితో బేంకులుస్థాపించినారో, ఆదేమాదిరిషాహుకార్లుకూడ తీసుకోవలయును. ఈసం॥లోనే, రుణవిమోచన చట్టసంఘముయేర్పాటుచేయించి, పెద్దచిన్నలకు భేదములేకుండ, నిష్పక్షపాతముగ రైతులసౌకర్యముకలుగునట్లుశాసించి ఇక్కట్లుబాపగలరని మరియు ఋణడిక్రీకింద భూములువేలముచేయకుండ రుణవిమోచనమగునట్లుఆజ్ఞ యివ్వగలరని ప్రార్థించుచున్నాము. ఈ సం॥ పునాసబిపంటలు పూర్తిగా ఫలించలేదు ఇకనా పునాసరేపాకాలలోను, అవి నాలుగిదొలలోను ఫలించవు. సయామయులకు ప్రభుత్వమువారు దే. కాలపరిస్థితులగమనించి నిస్తులచాలాతరుకత్గించి తెక్కువ సౌకర్యములయేర్పాట్లు చేయించగలరనినమ్ముచున్నాము.

చేతే ఈకాలపువాళ్ళు తృప్తిపరచటానికి వాళ్ళు నవీనలు(Moder nise)గా కొటానికి ప్రయత్నిస్తున్నారు. కాని ఆకాలపు నీతన్నుకు ఈకాలంలో జారైటుచీరకప్పించి క్రోచులు కుచ్చితే అసహ్యంగా ఉంటుంది.

దేనికయినా ఓకాలంఉంటుంది. పేరుప్రతిష్ఠలున్నరోజులు అంటూ. అట్లాగేఒకనాడు కళాప్రపంచంలో ఒకయెత్తుగా భావింపబడిన కూచిపూడి భాగవతాలు ఇప్పుడు దాదాపు విస్మృతికిగా ఐయిపోయిందంటే ఆశ్చర్యంలేదు.

నాగరికత హెచ్చటం, ప్రజలరుచులు మారటం, అందుకు కారణాలు.

సనాతనుల ప్రచారము

(స్వ-వి-) అలూరు, సై ౨౨

ఈగ్రామము మహబూబునగరముజిల్లాలో చేరినది. ఈగ్రామములో సనాతనుల బాల్యవివాహప్రచారమునుగూర్చి ఒక సంఘమును ఏర్పాటు చేసియున్నారు. ఇచ్చటి ఫకీలు పట్వారీలు, శాస్త్రిలు తదితరసనాతనులు బాల్యవివాహనిరోధశాసనమునకు వ్యతిరేకముగా ప్రచారముచేయుచు గొంగడివారి నామములు వ్రాసి, యీశాసన లాభనష్టములు తెలుపకుండగనే బాలిక రజస్వల అయినదా కాలేదాయను పరీక్ష డాక్టర్లతో జరుపబడుననియు, తల్లిదండ్రులకు అఖర్చులన్నియు పెట్టుకోవలసియుండుననియు ఎన్నియో బెదురుబెట్టి అంగుష్టం తీసుకొనుచున్నారు. సభ్యులుగాచేరుటకు పైసలేనివారితో గింజలు, సోల, రెండుసోలలు, బెదిరించి, అడుగుకొని వారిఅనుకూల్యరీత్యా పనులు చేయుచున్నారు.

రాధాకృష్ణ గ్రంధాలయము

(ఒకవిలేఖరి) వస్త్రకొండూరు, సై ౨౦

మాగ్రామము జాతిహాముల ఆంధ్రజన సంఘపక్షె తా॥ సూర్యాపేటలో చేరినది. ఈసంఘము వలన యిప్పుడిప్పుడు కొన్ని సౌకర్యములు మాకు కలుగుచున్నవి. సుమారు నెలరోజుల నుండి శ్రీ బందాలరామకవి ఆంధ్రమహాసభ అర్ధనైజముగా పర్యటనచేయుచు మాగ్రామమునకు విచ్చేసి విద్యనుగూర్చియు. ఖాదీనిగూర్చియు, వీధుల పరిశుభ్రతనుగూర్చియు చక్కని ప్రబోధము చేయుచు నేను మా గ్రామస్థులనందరిని పిలిపించి గ్రంథాలయ స్థాపనమునుగూర్చి ప్రోత్సహింప సంతసించి శ్రీ నల్లానారాయణగారి దాబాలో పైపేరున గ్రంథాలయము స్థాపించితిమి.

చెన్నూరు

ప్రాచీనశాసనము

(స్వకీయవిలేఖరి) ౨౮-౨-౫౦

చెన్నూరుతాలూకా కేంద్రస్థానము. ఇచ్చట సుప్రసిద్ధమగు ఉమామహేశ్వర దేవాలయము లో నొక ప్రాచీన లిఖితశిలా స్తంభముకలదు. శెక్కడుపండితులు దీనినిచూచి పరిశీలించివి ఫలప్రయత్నులగుచుండిరి. ఇచ్చటి పౌరులలో కొందరు విద్యార్థులమాత్రమది యేదో చారిత్రకలిఖితార్హనీయమైన పూర్వకాలపుచిన్నము లను తెలియచేయు స్తంభమని యూహించుచుండిరి. ఐదుసంవత్సరములకు పూర్వమాలయపునర్నిర్మాణకాలములో భూగర్భమునుండి దొరికినది. చరిత్రపత్త్రీ నీటివిడిచిపెట్టిరి. రికారదిరి చూచినట్లు గ్రామ్యులందరు ఇదియేకాలపు లిఖితస్తంభమో యని పొంచించుచు మెంచు వారిపూర్వ జన్మకృతపుణ్యఫలమువలన శ్రీరంగాచారి హైదరాబాదుని వాసి పండితులువచ్చి చెన్నూరును పావనము చేసిరి. వాలురందరు వారికి దానిని పరిశీలింపవేడినవారు దానిని తెలుగులిఖితములో తెలిసించి మనో భిలాషనుపూర్తి చేసిరి. అది ప్రాచీన తెలుగుభాషలో వ్రాసియున్నది, దీనిని పండితులు విద్యాధికులు తెలుగులో భాషాంతరముచేసి పత్రికలో ప్రకటింపచేసి యెల్లరకు విశదపరప గ్రామ్యులు ప్రార్థించుచున్నారు.

ఈవిధముగా స్తంభముపై వ్రాసియున్నది.

శాలివాహనశక గతేగ, వ సంవత్సరము పర్భవనామ సంవత్సర జే॥శు॥సప్తమి, ఆశ్లేషనక్షత్రయుక్తకాలమున ప్రబలరాజాధిరాజు వీరకూర ప్రతాపరుద్ర గజపతి సంస్థాపిత ప్రబలప్రయుక్త మహాశివదేవరలింగం, ఆలయ, ఇదికదా ఏకశిలా విషగల్ అస్సు్రశ్య, కుబున, తుకుష్కు, ప్రద్యుకశత్రు. ఆలాయునైన. దళవాయి మలిగపూరు, ప్రూరస్థితిలిత, అలయ వపునర్నిర్మాణ, కాలింగల్, కార్తికశుద్ధదశమి ౧౦.

కాకతీయకుల వర్ధన శ్రీగణాధపయిరంగపూజకరగతం కాంచవశోభిత వృశభకులాధిప, యుతం,గతం,పవాజీయొత్రయం,

శ్రీశైలగవాసినయిత అప్పలనర్సయ్యశర్మ అమాత్యదత్త శ్రీభువనైల్య వృశాధప, అభిషి

ఉత్తమగ్రంథ దానము

శ్రీ గోష్టిపాటి వెంకటసుబ్బయ్య గారు రచించిన అరవిందుని “గీతాభూమి” వెలరూపాయి శ్రీజమ్ములమడక మాధవరావుశర్మ గారి “గీతామృతసవని” వెలనాలుగణాలు. శ్రీ పెండెం వెంకటరాములు గారి “దేశీయపరిశ్రమలు” వెల ౧ ౦-౦

పైమూడుగ్రంథములును ఆంధ్రదేశగ్రంథాలయసంఘసభ్యులగనున్న గ్రంథాలయములకు ఉచితముగ నొసగబడును. ఈపుస్తకములుకావలసినవారు పోస్టేజీనిమిత్తం అరుఅణాబిళ్ళలను పంపవలెను, సంఘసభ్యులుగ చేయుటకు గ్రంథాలయమునకు సంవత్సరచందాఒకరూపాయి. మూడు రూపాయిలు చెల్లించువారికి “ఆంధ్రగ్రంథాలయం” మాసిక ఒకసంవత్సరంపాటు ఉచితముగ పంపబడును.

పాతూరు నాగభూషణం, కార్యదర్శి
ఆం-దే-గ్రం-సంఘము
మకాం: భారతీప్రెస్, తెనాలి.

కం. ౧౫౮౧ శాలివాహనశక శ్రోధననామసంవత్సర పాల్గుణ ౧౧. రెండుకత్తులభూమి. శ్రీ యూ, భవన్నారావలీర. అంగ్రకన్నాట, లక్ష్మీ భారవహ, కృష్ణరాయ, భిమరాయంగళ పేట. భాసకాల అపమాన, దేవగిరి దిగ్విజయానంతర బుక్కదేవరాయకాలంబున. ప్రాకార, గోపుర నిర్మాణంగరు, కనకాభిషేకంగరు. ౧౫౨౧ శాలివాహన శక శార్వరిసంవత్సరం గోదావరీ శ్రీనంతె ఉత్తరవాహినీపుష్కరం ౭౦ నిష్కములు.

మూడురాయలగండాంక విరకృష్ణరాయసమగ్రం పార్వతంశకరశార్ణవ రాకానిశాకర, దుష్టప్లెచ్ఛ. నికర, ప్రాణమాన ధనసంహార్థం, హంపివిద్యాపురనాధ కృతబ్రాహ్మణసంతర్పణం శివాలయప్రాకార పునర్నిర్మాణం. అసిల్ పాహ సంపూరాది మ్లెచ్ఛఘటితదౌష్ట్యంబులు సకలప్రాంతములకు శ్రీకృష్ణదేవరాయల అగమనభాగ్యంబున ప్రతిహతంబులాయెను గా:

యొరిగెడిని, మంత్రిపత్తమ, చెన్నూరు. యీ గోడపై బిల్లిములు గక్యగిరిన్నర క్రూరకృత్యములాది యెల్లరకు కనబడ వ్రాయబడెను

[ఇందుతప్పులు కనబడుచున్నవి. ఉన్నదున్నట్లు వ్రాసినారో లేక చెప్పజాలను లక్ష్మణరాయ పరిశోధకమండలివారు దీనిని విచారింపకోరవలెను. సం-ప]

కరీంనగర్

శ్రీ బిరాపయువరాజుగారి ఆగమనము

౧౯౪౦ వ సం॥నవంబరునెల ౨౨ వ తేదీ శేషనారము నాడు ఉదయము ౧౧ గం.లకు యువరాజుగారు నిజాంరాష్ట్రము యొక్క ప్రియమాతగారు మాకరీంనగరపురమునకు విచ్చేసిరి.

వీరినెదుర్కొనుటకై పురుషులు, స్త్రీలు, మరియు పిల్లలు రకరకాలవస్త్రములనుధరించి తమంతటదామే వేర్వేరుస్థానములందు మార్గమునకిరుపక్కలనిలచి మాపరులకువివిధరంగులపూలమొక్కలనువాటిరాపినునట్లుమనుష్యుల కెంత మోద్రమకలిగించిరి.

శ్రీరాణిగారును కన్నబిడ్డలవలె పుత్రభావమును గలిగి నిత్యులసైయున్న మాఆందరిపై వారు తమ మోటారుకారును ఆచటచటఆపుచు వారు తమయొక్క దయగలదృష్టినిబరిపి వారియందుండిన మాతృభావమును వెల్లడించిరి.

కడకు కరీంనగరపురమును అందుజరుగుచున్న పెండిపనులు మొదలగు వృత్తులనుచూచుటకై రమారమి అర్థగంటసేపు కాలక్షేపముచేసి ఎంతయోసంతసించి పమ్మటకరీంనగరంనువదలి వరంగలు దర్శనార్థమై బయలుదేదలిరి.

ఇట్లు
బి. జీవరత్నం

పత్రికలు తెప్పించటము నేరమా?

(స్వవి.) గంగాపురం, ౫౨-౨౧

ఈ గ్రామములో కొందరు సాహుకార్లు “గోలకొండపత్రికలు తెప్పించుచుండిరి. పోలీసువారు పత్రికలేల తెప్పించుచున్నారు, మీరుకూడ కాంగ్రెసులో చేరియున్నారాయని బెదరించుటయేకాక వారినీక్రిందరీతిగా ప్రశ్నించిరట.

పోలీసువారు- పత్రికలెందుకొఱకు తెప్పించుచున్నారు?

సాహుకార్లు- ప్రపంచ వార్తలను తెలుసుకొనుటకు-

పో- మీయింటివార్తలు మీకు తెలియవు ప్రపంచవార్తలు మీరేమిచూతురు. మీరుకూడ కాంగ్రెసులో చేరినవారగుదురు.

అని బెదరించుటచే “పైసఇచ్చి పాపమేలకొనవలె”యని సాహుకార్లుబెదిరి పత్రికలు తెప్పించ మానుకున్నారు- ఈ రీతిగా సాహుకార్లు బెదరి పత్రికలు తెప్పించ మానుకున్నారు.

కార్తీకపూజలకు ఆటంకము

[ఒక విలేఖరి]

కోన్ని జాగీరు, ౨౨ నై ౧౯౪౦

ఈ గ్రామమునవారు పాలాక్ జంగు బహద్దరు గారియిలాకలో చేరిన తాలూకాస్థళము గృహసంఖ్య సుమారుమూడువేలుజనసంఖ్య పన్నెండువేల కుపైగాకలదు ఇందనేకపుజనసంఖ్యగల గ్రామమైననుమిక్కిలి అవిద్యాంధకారమందుమునిగియున్నది. ఇంతవరకొక పఠనాలయముకూడ స్థాపింపబడలేదు యిందువలన అగ్రహారాధనాదార్య్యత్యాగదృష్టివారు చూపుటకు కువిచారకరమగుయున్నది.

ఆక్కడిరైతులందరు ప్రతిసంవత్సరము కార్తీకమాసములో భజనలతో అనేకదీపాలతో సుదేవాలయములకువెళ్లి కార్తీకపూజలుచేయుచుండిరి. ఈయేడాసంవత్సరము మునసబుగారు క్రొత్తగవచ్చినారు- మునసబుగారు మరియు పోలీసుసర్కిల్ యినస్పెక్టరుగారు రైతులలో ముఖ్యులగువారినికచ్చేరికిపిలిపించి అనుమతిలేనిది కార్తీకపూజలకు గాని ఊరేగింపులు భజనలు జరుపకూడదని ప్రభుత్వానుమతిపొందవలసినదని హెచ్చరించిరి. మేమింతవరకుపుడు అనుమతిసుకొనుఆచారములేదని మొరపెట్టుకొనినకొంత గాసులేదాయెను.

తాండూరు

దొంగతనాలు, ప్లేగుప్రారంభం

[ఒక విలేఖరి]

౨౮-౨-౧౯౪౦

ప్లేగుప్రారంభించాయి దానాపునెలరోజులు కావచ్చెను. గ్రామంసర్కారుడాక్టరుగారు లేదచేతనెంతమట్టుకు ప్లేగటీకాలు చేసినందున పూర్వపు మాదిరి చావుకెబుట్లు లేమిచేవు. ౨౮-౨ ౫౦ రాత్రి బి. బిన్నప్పగారి సోపు మరియు సోడావాటర్ షాపులో దొంగలు తాళమువిరగగొట్టినారు సూర్యోదయముకాగానే యందే గ్రామాధికార్లు తాళముదిరగగొట్టినబెటపవవేసిన అమవారి, పంచాకలు, సబ్బులు, ఛత్రము మొదలగువిమాద త్వరగామామూల్లుప్రకారం పంచునామాసుచేసుకొని. విరగగొట్టిపడవేసినవన్నీ తాళమునకుడ్రంగాత్తుంచి క్యాంపునుండివచ్చినయజమానికి విరగగొట్టినవన్నీ అప్పగించివచ్చినారు. మళ్లీమామూలుప్రకారంగానే దొంగలున్నారనవచ్చునుగాని లేరనడానికిదీలులేదు. అయితే మనతాండూరు గ్రామాధికారులు మును మున్ను నే జాగ్రత్తవహించి ప్లేగుకోగమువ్యాపించునపుడు గ్రామములోటీకాలు, పారిశుద్ధ్యము, దీపాలదరుములో జాగ్రత్తవహించినారు దొంగలనుకూడా ఆగాగపట్టి గ్రామమందుండు చుట్టుముట్టుక్యాంపులందు గ్రామనివాసులను రక్షించవలెను.

ఉద్ధపుస్తకములు

కవిరా జానానుమాన్ దాసు గారిచే రచింపబడి యీపుస్తకములు అన్నియుదొరుకును.

హిదాయతునామాఖావిందు వె. ౦-౧-౨-౦

హిదాయతునామా బీవి ౦-౧-౨-౦

హిదాయతునామా బచ్చేగాన్ ౧-౦-౦

హిదాయతునామా గిజా ౦-౧-౨-౦

హిదాయతునామా సివాహు ౦-౮-౦

యీపుస్తకములు రెండు రూపాయలుమాత్రముండును.

చంపా నారాయణశెట్టి,

నార్కమాన్ హైదరాబాదుదక్కన్

అని వ్రాయవలయును.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥రమార్గశిరశు॥ ౬
గురువారము

జంఖండీ రాజ్యాంగము

వెన్నన్ననే జంఖండీ అను దేశీయ సంస్థానములో క్రొత్త రాజ్యాంగ సంస్కరణములు ప్రవేశపెట్టబడినవని విని ఆనందించినాము. దేశీయసంస్థానాలలో ఈ జంఖండీ ఒక చిన్న సంస్థానము. ఇది బొంబాయి రాజధానిలో ఉన్నది. దీని వివరము లీవిధముగా ఉన్నవి:—

వైశాల్యము ౫౨౪ చదరపుమైళ్లు
జనసంఖ్య ౧౧౪౨౭౨

సంస్థానాదాయము ౮౨౫౦౦౦ రూ. ఇట్టి సంస్థానములో రాజాగారు శాసనసభను ఏర్పాటుచేసినారు. అందు ౨౬ మొత్తము సభ్యులుందురు. వారిలో ౨౪ మందిని ప్రజలు ఎన్నుకొందురు. ౧౨ మందిని రాజుగారు నామకరణము చేసి పంపుదురు. ఆ పన్నెండుమందిలో కూడ ఆర్గురు అధికారులుందురు, తక్కిన వారు ప్రజలలోని వారైయుందురు. అంటే రెండువాళ్లు ప్రజాప్రతినిధులు ఒక్కపాలు ప్రభుత్వపక్ష సభ్యులు ఉందురు. ఇది చాలా తృప్తికరమగు విషయము. ప్రభుత్వముకాని, ప్రభువుకాని, తన నిరంకుశత్వమును బాహాటముగాగాని తనవారైన శాసనసభా సభ్యుల ద్వారాకాని సాగించుటకు వీలులేదన్నమాట. ఓట్లు (సమ్మతులు లేక ఛందకములు) ఇచ్చువారి సంఖ్యనుకూడ బాగాపెంచినారు. కేవలము ధనవంతులేకాని లేక ప్రత్యేకవర్గాలేకాని ఛందకముల నియ్యవలెనని సంకుచితము చేయలేదు. ప్రజలలో అన్ని తెగలవారికిని స్త్రీలకును, హరిజనులకును ఛందకాధికారమిచ్చినారు. ఇదియు ప్రశంసాపాత్రమే శాసనసభా మంత్రులలో ఒక మంత్రి ప్రజా ప్రతినిధులలోనుండి ఎన్నుకొనబడును. అతనివశములో విద్య, వైద్యము, నిర్మాణశాఖ, వ్యవసాయము, పారిశుద్ధ్యము, అడవులు, స్థానికపాలనము, గ్రామోద్ధరణము, రిజిస్ట్రేషను సహకారశాఖ లనునవుండును. ఇవన్నియు తక్కువైనవికావు. ప్రజలకు ముఖ్యమైన అవసరములే యిందుచేర్చినారు. విద్యాశాఖ అన్నిటిలోను ముఖ్యమైనదికదా ఇది ప్రజామంత్రి వశమైన దన్నప్పుడు ఆ సంస్థానములో విద్యావ్యాప్తి చాల తొందరగా జరుగగలదు. బ్రిటిషిండియాలో శాసనసభలు ఏపద్ధతిలో న్యాయము చేయుచున్నవో అక్కతిలోనే యీ సంస్థాన శాసనసభా పద్ధతి ప్రారంభమైనది అయినా ఇది ౧౯౧౯ నాటి పద్ధతిగా ఉన్నది అంతమాత్రమైనను విశేషమే కొన్ని సంస్థానాలలో ౧౯౦౯ నాటిమాదిరి రాజ్యాంగము ప్రవేశపెట్టబడినది అదికూడా కొన్ని తావుల ప్రచారములోనికి రాలేదు. కొన్ని సంస్థానములలో ఈస్టిండియా కంపెనీనాటి పద్ధతి గలదు. మరికొన్నింటిలో శుద్ధనిరంకుశత్వమే తాండవమాడుచున్నది. ఈకారణాలనుబట్టి

అచ్చన బుచ్చన లోపల
అచ్చనయేచాల మేలుఅదెట్లన్న॥

అన్నట్లుగా జంఖండివంటి సంస్థానాలు ౧౯౧౯ నాటివరకైనా వచ్చుట ప్రశంసలకు హేతువుకాదా? ఈపరిపాలకులకు బుద్ధిపుట్టితే ఒకక్షణములో ఈ ౧౯౪౦ లోనికి రాగలరు. అంతేకాదు. ఔంధు సంస్థానమువలె ఇంకా ౧౦ ఏండ్లు ముందుకే నడువగలదు. ఔంధు రాజుగారి నీడలు ఇతర సంస్థానాలపై ఏనాడుపారునో ఆనాడు భారతదేశ మంతయును కూడా ధన్యమైనదగును దానికై దేశీయసంస్థానప్రజలును, బ్రిటిషిండియా ప్రజలును ఎదురుచూచుచూ ఉండగలరు

— —

నగరములో మంచినీరు.

హైద్రాబాదు నగరములో ప్రత్యేకించి మంచినీరు చెరువులో తక్కువగానున్నందున ఇప్పుడు ప్రొద్దున ౫ గంటలు సాయంత్రము ౬ గంటలు మాత్రమే నీటి సప్లయి చేయుచున్నారు. ఇది యిట్లుండ మన పురపాలక సంఘము వారు అవలంబించుచున్న పద్ధతి యుగలాయి పద్ధతిగా ఉన్నది కొన్ని యిండ్లకు ఫ్లషసిస్టం పెట్టించినారు అనేకమైన వాటికిలేదు వారినియమాల ప్రకారము కూడా పెట్టవలసినవాటికే పెట్టించలేదు. పన్నులు వసూలుచేయించుటలో చాలా అస్తవ్యస్తమున్నదని వినుచున్నాము ఏండ్ల పర్యంతము మోటారుపన్నులు సైకిల్ పన్నులు ఇయ్యని వారెందరో ఉన్నారని వినుచుందుము. ఇంటిపన్ను అందరునూ సరిగా ఇచ్చుచున్నారో లేదో ఈనీటిపన్ను విషయములోను క్రొత్తగా నీటిగొట్టాలు పెట్టించుకొన్న దురదృష్టవంతులకు, క్రొత్తగా ఇండ్లు కట్టుకొని నీటిగొట్టాలు పెట్టించుకొన్న ఉపాయహీనులకును నీటి మీటర్ పెట్టినారు పూర్వకాలము నుండియు ఏ పన్నును ఇయ్యకుండా అనుభవించుచూ వచ్చిన వారి నీటికిప్పటికైనను మీటరు పెట్టరాదా? ఇంతవరకునులేదు ఈ [illegible] స్థాన్ని తొలగించుటకై క్రొత్తగామీటరు పన్ను ఇచ్చుకొనుచున్న వారు పురపాలక సంఘమువారికి మనవి చేసుకొన్నారట అందుపై కొందరనుటయేమన—"[illegible] మీటర్లు తీసివేయవలెను ఎవ్వరును [illegible] నీటిపన్ను వేయరాదు. [illegible] అవసరంలేదు [illegible] [illegible] ప్రవ్యం నిలుపు [illegible] దాని [illegible] ప్రభుత్వమునుండి అప్పుచున్న [illegible] లేదా? అను విషయాలను [illegible] [illegible] పురపాలక సంఘమాదాయమెంత? మనసంఘమాదాయమెంత ఒక్క [illegible] నగరము [illegible] సాలీనా ౭ కోట్ల ఆదాయముకలదు అది మన హైద్రాబాదంత కొండలున్నది [illegible] కాని

మనతిరాయము అందు ౩౦వ వంతేకదా అట్లున్నను నీటిపన్నుకూడదని వాదించువా [illegible] కారణంబట్టి వాదించుచున్నారో

— —

దేవరకద్ర
అనాథాలయము

శ్రీ రాజాబహాదరు వేంకట రామారెడ్డి ఓ. బి. ఇ. గారికి దేవరకదిర అనాథ విద్యార్థులు సమర్పించుకున్న వినతి పత్రము.

(ప్ర వి.)   దేవరకదిర, డై ౧౫

'ప్రభూ! మే ముభ్య విద్యార్థులము. దేవరకదిర గ్రామమందు దాతల చందామూలకముగా యీసంస్థనడుపబడుచున్నది

ఈసంస్థ సుమారు ౬సంవత్సరములనుండి జరుగుచున్నది ఇందుయిదివరకు రగురు ౬వతరగతివరకు, [illegible] తరగతివరకు, ౧౧గురు ౭వతరగతివరకు విద్యగరిపింపబడిరి. ఇప్పుడుపది మందివిద్యార్థులున్నారు.

శ్రీయుత అడ్డాకుల బుచ్చిరెడ్డిగారు దేశముఖులు యీసంస్థకై సుమారు ౬యకరములపొలము గ్రామసమీపమందుండుదానినివిద్యాలయము కట్టించుటకు నను ఉదారపూర్వకముగ దానమొసంగినారు

ఈసంస్థకై శ్రీమంతుమహారాణి ఆమరచింతగారు, శ్రీమంతుమహారాణి గోపాలుపేటగారును మరియు శ్రీయుతకోడుకంటిరంగారెడ్డి దేశముఖుగారు, శ్రీయుత టి అనంతారెడ్డి బి ఏ యల్ యల్.బి, గారు [illegible] చందాలనొసంగి పోషించుచున్నారు మరియు శ్రీయుత టి, నాగప్ప హైకోర్టువకీలు గద్వాల గారు తాను స్వంతముచందా నొసంగడమేకాక ఈసంస్థఅభివృద్ధికై సహాయపరచగలనని వాగ్దానమొసంగినారు వీరికిగూడమాకృతజ్ఞత తెలుపుచున్నాము

కొద్దిరోజులలో నేటఅనాథాశ్రమముకట్టించ ప్రయత్నించుచున్నాము''

పైవినతిపత్రమును విద్యార్థులు, శ్రీకృష్ణాగారి నాయకత్వమున శ్రీరాజాగారు గద్వాలనుండి వచ్చుచుండగా ౧౯౪౦నాడు దేవరకదిర రైల్వేస్టేషనులో సమర్పించి పుష్పమాలాలంకృతులజేసిరి శ్రీవారు పేరుకారులకుగాను పదిరూపాయలొసంగిరి

శ్రీవారు గద్వాల వెళ్ళునప్పుడు మహబూబునగరు స్టేషనులో అచ్చటి ఆంధ్ర నాయకులగు శ్రీయుతులు [illegible] నందగిరి వెంకటరావుగారు శ్రీవారిని పుష్పమాలాలంకృతులను సన్మానించిరి

— —

మోత్కూరు

కార్తిక ఉత్సవము

(ఒక విలేఖరి)   ౩౦-౧౧

మోత్కూరు తాలూకాలో చేరిన గ్రామము—ఈ గ్రామంలో కార్తిక శు॥ ౧ మొదలుకొని అమావాస్యవరకు ప్రతిరోజు కార్తికదీపవ [illegible] కార్తిక బ॥౧౪నుంచి ఆంజనేయ అలంకారము వందు దీపారాధనచేసి మార్గశిరశు॥౧ శనివారం రోజు ఆంజనేయుసభూరాననము శ్రీ వైభవముతో జరిపి గ్రామస్థులవలె వచ్చే యాత్రజనులకు అన్నదానంచేయనైనది ఈ ఉత్సవములో చాలశ్రద్ధతో శ్రీయుత కిషన్ రావు, వి రామప్ప, కోర బిచ్చప్ప, వి లింగప్పగార్లు పనిచేసిరి

— —

పాఖాల్ తాలూకా
ఆంధ్రజనసంఘము

[illegible] పట్టాభిగారికై ప్రార్థన

ఒక విలేఖరి,   [illegible]పేట, డై ౧౦

విఖ్యాతి భారతనాయకులును అఖిలాంధ్రదేశ మహా ధీమంతులు శ్రీ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి షష్ట్యబ్దిసందర్భమున యీ సభవారు తమ [illegible] అభినందనములను పంపి వారు [illegible] యాయురారోగ్యముల నొసంగవలెనని [illegible] ప్రార్థించుచున్నారు.

"ఈమధిరాలు [illegible] పాఖాల తాలూకా [illegible] జనసంఘమువారు సేకరించిరి [illegible] [illegible]

— —

నర్సాయపల్లి

ఆంధ్రోద్యమప్రచారము

(ఒక విలేఖరి)   ౨౪ డై ౧౯౪౦ ళ

గడచిన ౨౪ డై ౧౯౪౦ వసలి రోజున కొల్లాపురంకు ౬ మైళ్ళదూరములోనున్న నర్సాయపల్లెగ్రామమున శ్రీయుత వద్ది వెంకటరెడ్డిగారి అధ్యక్షతక్రింద సాయంకాలము ౪ గంటలనుంచి బహిరంగసభజరిగెను దాదాపు ౩, ౯ వందలమంది చుట్టుపట్లగ్రామములవారు సభలోనుండిరి. కొల్లాపురంపోలీసుఅమీను, పానుగల్ పట్టిపోలీసుఅమీను, [illegible] పట్కాల్ యిన్సుపెక్టరుగార్లు సభాచర్యలు గమనించుటకై వచ్చియుండిరి.

అధ్యక్షులవారు ప్రారంభోపన్యాసము గావించుచూ, హిందూమహమ్మదీయసఖ్యత హరిజనోద్ధరణ, ఆంధ్రోద్యమ ఆశయములగూర్చి విపులముగా నుపన్యసించిరి,

తరువాత ఆంధ్ర స్థాయిసంఘ కార్యదర్శి యగు శ్రీ చిక్కపల్లి రామచంద్రరావుగారు ఆంధ్రోద్యమపుట్టుపూర్వోత్తరములను ఉపన్యాసముగా వించిరి, జాగీరుప్రజలకష్టములగూర్చి తెలుపుచూ కొద్దికాలముక్రిందట జాగీరుదార్ల బంధుమువారు ఒకతీర్మానమును గావించియుండిరనియు, ఆతీర్మానములో తమ పెద్దలు (జాగీరుదార్లు) ప్రభుత్వమువారికి గావించిన సేవలకు ప్రతిఫలముగా తమకు జాగీర్లు ప్రసాదింపబడినవనియు జాగీరుఆదాయము తాముతమకుటుంబములు సుఖముగా ననుభవించుటకేగాని, జాగీరుప్రజల సౌకర్యములకై వినియోగించవలసిన అవసరము తమకులేదని ఆతీర్మానమునందుగలదనియుచెప్పిరి జాగీరుదార్లతీర్మానముఫలితముగా జాగీరుప్రజలసంఘమును స్థాపించి కృషిచేయుచున్నారనియు, జాగీరుప్రజలు తమకష్టనిష్ఠురములను జాగీరుప్రజల సంఘమునకుగాని, ఆంధ్రమహాసభవారికగాని తెలియజేసుకొని కష్టములనివారణపొందవచ్చుననియు తెల్పిరి

జానపాటిసత్యనారాయణగారు గ్రామవాసుల కష్టములగూర్చి తెల్పుచూ విద్య, వైద్య, న్యాయసౌకర్యములు గ్రామవాసుల అందుబాటులోలేవనియు, కల్లుదుకాణములు, విపరీతపుపన్నులబారము గ్రామవాసులదరిద్రతకు మూలకారణమనియు తెల్పిరి పల్లెలనేకము పట్నవాసుల సౌకర్యములకే వినియోగింపబడుచున్నదని [illegible] గాన ప్రభుత్వము సౌకర్యములు [illegible] రహదారులు, బాటలు వైద్యసౌకర్య [illegible] తదితరకష్టముల నివారణకు మహోన్నతవహించిన నిజాం ప్రభువరేణ్యులవారితో మొరపెట్టుకొని కష్టనివారణగావించుటకై ఆంధ్రమహాసభ కృషిచేయుచున్నది కావున ప్రతివారును ఆంధ్రమహాసభలో సభ్యులుగాచేరి, ఆంధ్రమహాసభవారి యత్నములకు తోడ్పడి లాభముపొందవలసినదని ప్రజలుకోరుకొనిరి,

తరువాత కొండగారిరంగదాసుగారు (కొల్లాపురం) విద్యనుగూర్చియు, సంతపురి రామచంద్రరావు [కొయపాముల] గారు జాగీరుప్రజలకష్టములగూర్చియు, వద్ది నారాయణరెడ్డి (కొండ్రాపుపల్లి) గారు ప్రజలకర్తవ్యమునుగూర్చియు, మైలవరం సుబ్బారావు (మైలవరంగ్రామం) గారు గ్రంథాలయములగూర్చియు రామచంద్రారెడ్డి గారు (కొల్లాపురం) ఖద్దరునుగూర్చియు నుపన్యసించిరి

వచ్చినవారందరికి శ్రీవద్ది రామిరెడ్డిగారు (కొండ్రాపుపల్లె) భోజన సౌకర్యముల గావించిరి రాత్రి [illegible] గంటలకు సభ జయప్రదముగా ముగిసెను

— —

ప్రకటన

ఇదివరలో నహాస్తజనులకు తెల్యచేయడము ఏమనగా ఈసంవత్సరము శ్రీ బాలాసాహెబు అల్వాల జాత్ర చం॥ ౨ బహిమన్ ౧౩౫౦ వసలీ ప్రారంభింపడి చ॥ ౯ బహిమన్ రోజు గురువారము నాడు రథపుత్సవము జరుపబడును [illegible] జాత్రకు సంబంధించిన అబుకారీ [illegible] చ॥ ౫ బహిమన్ ఆది [illegible] తాలూకా ఖాజానాలో అల్వాలగారి సముఖమున [illegible] కాలము ఈసంవత్సరము [illegible] నేరదు అందువలన మహారాజులో జాత్ర అబుకారీలు తెసుకొనదలచిన వారు సదరుతారీఖున వచ్చి శరీకు హాజరు అయ్యేది. జవ్వలేనందువలన వ్యాపారస్తులకు సంపాదనకు మంచితరుణము

౧ [illegible]   ఇట్లు
తహసీలు దారు
తాలూకా అల్వాల్

గద్వాల సంస్థానము

దత్తతస్వీకార పట్టాభిషేక
మహోత్సవములు

ఈనెల ౨౦, ౨౧ తేదీలలో గద్వాలనగరము అపరిమితమైన వైభవముతో శోభిల్లినది ఇందుకు కారణ మాతేదీలయందు శ్రీమహారాణిగారు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ఫర్మానుననుసరించి తమపుత్రికలసంతానములో పెద్దవారును, శ్రీ సోమకొండరాజా, శ్రీరాజాసోమేశ్వరరావు బహద్దరుగారి ప్రథమ పుత్రులునగు శ్రీరాజా కృష్ణరామ భూపాల్ బహద్దరుగారిని దత్తతస్వీకరించుటయే కారణము

శ్రీగద్వాల రాజాగారు యిప్పటికి సుమారు ౧౫సంవత్సరముల క్రింద అకాలముగ దివంగతులైరి అప్పటినుంచి శ్రీమహారాణిగారు రాజ్యభారమువహించి, కడునేర్పుతోను, సామర్థ్యముతోను సంస్థానమునుపరిపాలించిరి వీరిపరిపాలనాసామర్థ్యము మనకు పూర్వపు హిందూ నారీమణుల స్మరణకుదెచ్చుచున్నది. వీరు తమసంస్థానప్రజలేగాకుండ, బహుదూరమునుంచి యేతెంచిన సంస్థాన హితాభిలాషులను హృదయపూర్వకముగ సన్మానించి, యాదరించుట సంస్థానము యొక్క వైభవమును యెన్నోరెట్లుఅధికముచేయుచున్నది. వీరిపదునెనిమిదిసంవత్సరములు గడుసమర్థతతో సంస్థానమును పాలించుటయేగాక, తమ సంస్థానమును కోర్టు ఆఫ్ వార్డ్సు వశముగానీయక సంస్థానాభివృద్ధినే తమవిధిగా భావించి, సంస్థానప్రజలేగాక తదితరులకుసహితమువిద్యయందేమి సాహిత్యమందేమి, సహాయమొనర్చుట వారివిశాలహృదయమును అందరికివెల్లడి చేయుచున్నది.

శ్రీశ్రీసోమకొండరాజాగారి పుత్రుని దత్తతగావించుటచేగద్వాలసంస్థానమునకుసోమకొండసంస్థానముఅన్నివిధములదోడునీడైయుండగలదు.-శ్రీ సోమకొండరాజాగారగు శ్రీశ్రీరాజా సోమేశ్వరరావుబహద్దరుగారు తమసంస్థాన క్షేమమునేగాక గద్వాలసంస్థాన క్షేమమునకై తమశక్తి సామర్థ్యములవినియోగించి యుభయ సంస్థానముల యభివృద్ధికై శక్తివంచనలేకుండ కృషిసలిపి సంస్థానములనుచ్చదశకు దెచ్చెదరనుట నిస్సంశయము.-

గద్వాల సింహాసనారోహణము ౨౦-౧౧-౪౦వ తేదిని ఉదయము ౯గంటలకుకానున్నను, తత్పూర్వముగద్వాలసంస్థానమునకు ప్రతి సంవత్సరము కార్తికమాసమున కానుకల గైకొనుటకైవచ్చిన బ్రాహ్మణపండితులు, గాయకులు మొదలగువారు సింహాసనారోహణయుత్సవమును వీక్షించుటకై గద్వాలనగరమునందే నిలిచి యుండిరి వీరంగరీయుత్సవమున బాల్గొని మంగళాభివందనముల సింహాసనారూఢులగు శ్రీరాజా కృష్ణరామభూపాల్ బహద్దరుగారిపై వర్షించిరి- సింహాసనారోహణవుత్సవము సనాతన వేదమంత్రముల చే శోభిల్లెను- శ్రీరాజాకృష్ణరామ భూపాల్ బహద్దరుగారు సంహాసనారూఢులైనపిదప హిందూదేశచక్రవర్తిగారగు హి-మె-జార్జి సార్వభౌములకును, మ-ఘ-వ-నిజాం ప్రభువుగారికిని తమయభివందనముల వెలిబుచ్చుచు, వారివారి యాయురారోగ్యైశ్వర్యములకోరుచు క్లుప్తముగ నుపన్యసించిరి. వీరిపరిపాలనము మనకు శ్రీరామరాజ్య పరిపాలనము స్మరణకుదెచ్చునటులో సందియమెంతమాత్రములేదు

కళీ తంత్రికీయ రామచంద్రుడు
తంద్రులమఖిపింగి ప్రాలతారకింపగా
తంద్రులనందఱు మఱచిరి
తంత్రిగదారామచంద్ర దశరథవిభుడనుచుకా॥

అనునట్లు శ్రీరాజాకృష్ణరామభూపాల్ బహద్దరుగారిపరిపాలన సర్వజనసమ్మతమై, ప్రజలసౌఖ్యదాయకంబై యుండగలదు- ఈ దత్తతస్వీకారయుత్సవమున పతాపశాలులును, ఉర్దూ, ఫార్సి యుభయభాషాప్రవీణులును కీర్తిశేషులునగు శ్రీ రాజారామేశ్వరరావు బహద్దరుగారు లేనులోటుగానందుకు యుభయసంస్థానప్రజలు కించిత్తు చింతిల్లుచుండిరి

ఎస్ శ్యామరావు.
సికిందరాబాదు
౨-౧౧-౪౦

— —

శాసనోల్లంఘనకై
అహ్రార్ నాయకుని
నోటీసు

ఢిల్లి అహ్రార్ పార్టీడిక్టేటరైన మౌలానాహబీబు అహమ్మదు బాగిగారు తామున్ను మరినల్గురు అహ్రార్ స్వచ్ఛందసైనికులును డిసంబరు ౫వ తేదిన జామామసీదునుండి బయలుదేరి యుద్ధప్రతికూల కేకలు వేయుదుమని ఢిల్లీమేజిస్ట్రేటుగారికి నోటీసుపంపియున్నారు

— —

ఇంటి వ్యవహారాలలో అహింస

డాక్టరు పట్టాభిగారు సాధించిన విశేషము

నవంబరు ... తేది సాయంకాలం మదరాసు తిరువల్లిక్కేణి ... హాలులో జరిగినసభలో మద్రాసునగరి వివిధవర్గములవారు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి సుగుణసంపదను ప్రశంసించుచు ఉపన్యాసములుచేసిరి. పట్టాభిగారికి అరువదిసంవత్సరములు పూర్తియై ... వయేడు ప్రవేశించుచున్న శుభదినమునందు వారిని అభినందించుటకై ఆంధ్రకాంగ్రెసు కమిటీ వారు ఈసభను జరిపించిరి. సర్ అల్లాడి కృష్ణస్వామి (అడ్వకేటుజనరలు)గారు అధ్యక్షత వహించిరి.

శ్రీ ... గోపాలాచారిగారుపన్యసించుచు ... చమత్కారము గాచెప్పిరి. ... మిత్రునిగూర్చి ప్రశంసించినచో తనకుతానే బహుమానము చెసుకొన్నట్లుండును. కనుక పట్టాభిగారినిపొగడుట తనకు కష్టముగానుండునని ... అందువల్ల ఇట్టిసభలలో మాట్లాడుటయే తనకు తెలియదనిరి.

పట్టాభిగారిని గూర్చిమాట్లాడుచు ... పక్షమునకు ... మెట్లుండవలెనని కొందరు ...

అహింసా సిద్ధాంతము

"నేనువారి ... తో ... ప్రయాణములు చేస్తిని, సభలకు హాజరైతిని, కనుక వారినిగూర్చి మాటలతోచేసుకుంటే నాకు యెక్కువ తెలుసును. అహింస అంటే అది కేవలము రాజకీయాయుధముకాదు. సమస్తకార్యముల సాధనముకూడా ఉపయోగించు పరికరము. పట్టాభిగారు ఇంట్లోకూడా దానినిఉపయోగించినారు. ఒకొక్కప్పుడు దీనిని సభత్వంమీద ...

ఆర్య ... ప్రచారం

(ఒకవిలేఖరి)

కొత్తగూడెం ...

కొత్తగూడెము తా ... న నాడు శ్రీ పం॥ నారాయణరెడ్డిగారి ... ప్రయత్నములవలన సమాజము స్థాపించబడెను. ఉదయం హవనసంధ్యలు జరిగినతర్వాత పం॥ కేశవార్యశాస్త్రిగారు ఉపన్యసించి ... గంటలనుంచి ... సభజరిగెను. శ్రీ నారాయణరెడ్డిగారు ప్రారంభోపన్యాసము జరిగిన తర్వాత శ్రీ కేశవార్యశాస్త్రిగారు ఆర్యసమాజమునుగురించిబోధచేసి ... ఆర్యసమాజకార్యములో ... కార్యమునకు ... సభలో అందరు ... వనిచెప్పుకొనుట శాస్త్రవిరుద్ధమే ... హేయమనియు ... బోధించిరి—

ప్రయోగించుటకులభ్యమగును కాని ... దీనిని ... మీదకూడ ప్రయోగించి ... కార్యము సాధిం... రంటె చాలఆశ్చర్యకరమైనదియగు ... దిరింపు ప్రయోగించకుండ ... ఇతరులనువదిలించి ... తనపట్టుసెరవేర్చుకొనుటలో ... ఇంకువల్ల ... రికి ... మిత్రులే యినారు.

తర్వాత రాజగోపాలాచారిగారు ... యాణాలలో డాక్టరుపట్టాభిగారు తనవెంటను ... వెనరినిగాని తోడులేకుండ ... దనియు, ... యు చెప్పిరి.

ఆంధ్ర ... సభా స్థాయి సంఘ సమావేశము

... (...), ... సంఘస్థాయి సభ ... కారకునారు ... నాలోని శ్రీయుత ... గారి ... సమావేశమునకు ... తీర్మానములు ... తేదివరకు ... తీర్మానములు పంపిన అజెండా (Agenda) లో చేర్చబడును.

ఇట్లు విధేయుడు
రామచంద్రరావు
కార్యదర్శి.

... శ్రీ సారంగమఠం కంఠయ్య అయ్యగారి సన్మానము

నా ... తా॥ లోని కొండనాగూలు ... పెద్దకుమారుడు ... ప్రయాణపుసల్లి గ్రామ ... చేసి సుమారు ... మహాభావుడు తన ... త్యాగము ... పురుషులవలెనే ... మమ్ము ... మరి ... త్రికాలముల ... వారల ... ఆనంద ... ఉపన్యసించెడివా ...

ప్రకటన

యిష్తిహారుఅజ్ సదర్ మహాక్మ నమస్తా ... గద్వాల శాఖ ... గ్రామాలలో ... యిందుమూలకముగా భక్తులకువ గద్వాలయిలాకా మొల్దకల్ స్వామివుత్సవమునకు వచ్చేవారలకు తెలియపర్చడం యేమనగా సమస్తానంలోచేరిన గ్రామాలలో ప్లేగువ్యాపించియున్న ... మరియు రాయచూరు తాలూకాపై ... చాలా గ్రామాదులలో కూడా ప్లేగు వ్యాపించియున్నది. కనుక యీసంవత్సరం ముందు ఈవ్యాధి ... జాత్రకువచ్చేవారలను రానివ్వబడనేరదు. యీసం॥ రం మొల్దకల్ జాత్ర తా॥ ... హిమన్ ... తం॥ వ. అక్కడ హద్దువరకుమాత్రం గావింపబడును. వుత్సవముకు వచ్చేవారలు వచ్చుటకై శ్రమ తీసుకోకూడదు.

ఇట్లు
... ద్దారు.

లలిత కళలు

గతశుక్రవారం నాడు [illegible] శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో లలితకళలను గురించి సభ జరిగెను. [illegible] సురవరం ప్రతాపరెడ్డిగారు ఉపన్యాసకులు. [illegible] వారు. హాలంతయు సందు లేకుండా ప్రేక్షకులచే క్రిక్కిరిసి [illegible] సుమారు ౧౦౦ మంది నిలిచిపోయినారు. మూడుగంటల కాలము కథాటిగా ఉపన్యాసము జరిగినను సభలో సంచలనము ఏమియును కలుగలేదు. [illegible]

అధ్యక్షులిట్లు చెప్పిరి—“[illegible] ఇంగ్లీషులోని [illegible] స్వర్గీయులగు [illegible] నిర్మాణ శిల్పము [illegible] మూర్తి శిల్పము, చిత్రము, సంగీతము, కవిత అనునవి లలితకళలు. ప్రాచీన భారతీయులు [illegible] లెక్కించిరి. ఆధునిక పాశ్చాత్యులు నాట్యము, నేతపని, కశీదపనులున్ను గూడ ఉపకళలలో చేర్చినారు. మహేంజదారోలో క్రీస్తుపూర్వము ౫౦౦౦ ఏండ్లనాడు శిల్పము ఉండెను. బౌద్ధకాలంలో బౌద్ధభిక్షులు గ్రీసు దేశమువరకు పోయి మన [illegible] హిందూజాతియే [illegible]

[illegible]

సారా త్రాగి పైకం? దానే అడిగినాడు

—

హైదరాబాదు (దక్కన్) [illegible]

సలీంబిన్ మహబూబ్ అనే అరబ్బునాడు ఇది [illegible] శిక్ష పొందినవాడు. ఆతడు హైద్రాబాదు నగరం సుల్తాన్ బజారులోని ఒక సారాదుకాణంలోకి పోయి కడుపు నిండా ఇష్టం వచ్చినంత సారా త్రాగినాడు. [illegible] గౌడును చూచి [illegible] ఈనాడు నీవు సంపాదించిన పైకం అంతా నాకిచ్చివేయి అన్నాడు. గౌడు వెనకముందులాడుటజూచి [illegible] “ఎమంటావ్” అన్నాడు. [illegible] గౌడు తన పెట్టెలోని రొక్కాన్ని అందిచినాడు. అరబ్బు ఆ పైకంతో తన దారిబట్టినాడు. [illegible] పోయిన తర్వాత పోలీసులవద్దకు గౌడు ఉరికి చెప్పుకొన్నాడు. ఎందినున్ని పట్టుకొన్నారు.

—

శ్రీ ప్రేమ్ గారు మా చర్యలను గూర్చిన వ్యాసము [illegible] అజంతా ఎల్లోరా చూచితి[illegible]

[illegible]

[illegible] జయంతి ఉత్సవము

—

హైదరాబాదు (దక్కన్), నవంబరు [illegible] నాడు శ్రీ ధన్వంతరి జయంతి [illegible] హైదరాబాదు ఆయుర్వేద [illegible] సంఘ పక్షమునుండి శ్రీ రాజా పన్నాలాల్ పిత్తీ ఎం. ఎల్. సి. అధ్యక్షతక్రింద విజయవంతముగా జరుపబడెను.

ఉదయమే ధన్వంతరి ప్రతిష్ఠ, అర్చనము [illegible] గారిగోవింద కవిరాజ్ శంకరప్రసాదు ధన్వంతరి [illegible] ఆయుర్వేదజ్ఞులందరు ఏకమత్యముతో [illegible] ధన్వంతరి పతాక క్రింద చేరవలయునని [illegible] గముగ నుపన్యసించిరి.

సాయంకాలము శ్రీ రాజా పన్నాలాల్ పిత్తీ ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించిరి. తరువాత యోగాచార్య శ్రీ బాలముకుందు గారు ఆసనములు [illegible] ఆరోగ్యమును గురించి ముచ్చటించిరి. తరువాత శ్రీ [illegible] ఉదాసీనగారు ఆయుర్వేదమును గురించి చాల గంభీరముగ ఉపన్యసించుచు సభను ప్రారంభించిరి.

అధ్యక్ష భాషణ సారము

ఆయుర్వేద ఔషధములన్ని స్వల్పవ్యయముతో [illegible]

[illegible]

విశ్వబ్రాహ్మణ ప్రథ...

సంస్కరణ వివాహము

—

హైదరాబాదు (దక్కన్) [illegible]

[illegible] తేదిఉదయము [illegible] నిమిషములకు హైదరాబాదు [illegible]

[illegible]

కన్నడిల మొర

—

హైదరాబాదు [illegible]

రాష్ట్ర కర్ణాటక ప్రముఖులు జనార్దనరావు దేశాయి గారిని పురస్కరించుకొని హోంసెక్రటరీ గారైన [illegible] గారిని దర్శించుకొన్నారు. కర్ణాటక భాషను నిర్బంధ భాషగా చెప్పించవలెనని [illegible] కర్ణాటక మహాసభోద్దేశం [illegible] ఇంతలో [illegible] కర్ణాటక మహాసభ జరుగును. [illegible] ఏమేమి చర్చించుతారు. సంస్కరణములవిషయమై [illegible] అను సమస్యలను గురించి విచారించవలెనని హోంసెక్రటరీ గారు [illegible] ఈకమిటీవారు ఇట్లి[illegible] మాట్లాడివచ్చినారు.

—

రాకపోకలు

హైదరాబాదు(దక్కన్), [illegible]

నవాబ్ భోపాలు గారు హైద్రాబాదునగరమునకు విచ్చేసియున్నారు.

—

అందరు మిక్కిలి కొనియాడిరి. తదనంతరము బంధువులెల్లరు నిరాటంకముగా భోజనతాంబూలాదు లను స్వీకరించిరి.

—

గోలకొండ గ్రంథాలయము

యజ్ఞోపవీతము

కర్త గంగాప్రసాదుగారు ఎం. ఏ. అనువాదకులు గోపదేవుగారు ప్రకాశకులు ఓంకారనాథుగారు, బొలారం పుటలు ౧౧౭ వెల ౦౼౩ పాయిలు,

ఈగ్రంథము యజ్ఞోపవీత ధారణవిధినిగురించి చర్చించినారు. జంధ్యము అనుపదము వాడినారు. ఇది "జంధ్యము" అనియుండవలెను. వేదములో జందెముల ప్రాశస్త్యము కలదని చాలాప్రమాణాలిచ్చినారు ఈజందెముపై ఆచారములోని విపరీతాలనుగురించి చాలాచర్చించవలసియున్నది ఒకవాదంప్రకారం ఇవి ఈ కాలంలోనిరర్థకం మహాత్మాగాంధీగారు తన జందెమును ఎన్నడో లాగివేసిరి హిందువులలో విభేదాలకు ఈజందెమొక కారణమని కొందరను. అర్థంలేకుండా దానిప్రయోజనంతెలియకుండా వేసుకునేవారేఎక్కువజందెమువేసుకునేజాతులలో నూటికి ౯౦ మంది దానివిధులని సరిగా నెరవేర్పరు, కొద్దిమందులకన్న ఎక్కువజాతులవారందరిలో వసికొందరు చాలమంది రెడ్డి వెలమాదు లైనశైవ సాంప్రదాయాలలోబడివాటిని వదలిపెట్టినట్లు తెలుసుకున్నవి. ప్రాచీనంలో జందెమును మూంజిఅనిరి అనగా ఒకగడ్డితో పేనినత్రాడు. దానిని స్త్రీలకును పురుషులకును వేసిరి ఇప్పటికిని పార్సీలలో స్త్రీలకుమూంజీబంధనము చేస్తుంజరిగినట్లు తోచుచున్నది. ఇట్టి చర్చలు చాలాఉన్నవి

ఈగ్రంథములో కేవలంవైదికప్రమాణములను చూపించినారు. అంతవరకుబాగున్నది

దేవీ దేవతలు

కర్త గంగాప్రసాద్ ఎం. ఏ. గారు అనువాదకులు జి.బి.ఓంకార్ నాథ్ గారు.ఆర్యకుమారసభ బొలారం, (సికింద్రాబాదు) పుటలు ౧౫ వెల ౼౼ నాపాయిలు.

ఈగ్రంథములో 33 కోట్ల దేవతలనుటతప్పనియు 33 దేవతలనిమాత్రమే శతపథములోనున్నదనియు ఆదియు దేహపరముగానే అనియు, నానాదేవతలను కొలుచుట విగ్రహారాధనముచేయుట వేదవిరుద్ధమనియు సప్రమాణముగా నిరూపించియున్నారు

ఆత్మశక్తి

గ్రంథకర్త – పొంగ వెంకటరమణా రెడ్డిగారు మొత్తము గ్రంథము ౫౧పుటలు, ఇవిగాక ప్రకటనలకై కొన్ని పుటలున్నవి. వెల ౧అణా, దొరుకుచోటు 'స్వశక్తిగ్రంథమాల'జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు దక్కన్

'స్వశక్తిగ్రంథమాల' వారిప్రథమ కుసుమమగుచిన్న గ్రంథములో ఆత్మశక్తిని పెంపొందించుకొనుట ఎట్లో చెప్పబడినది ఆత్మశక్తి లేనిపురుషుడు పురుషశబ్దమునకే అర్హుడుకాడు ఆత్మశక్తిసాధనమార్గములను గురించి ఎంతయైనవ్రాయవచ్చును ఈగ్రంథమునందుకొన్ని నియమములుమాత్రము తెలుపబడినవి వాటిఆచరణలోక క్షేమమునకు చాలఉపకరించగలవు.

కాంగ్రెసు సత్యాగ్రహ ఉద్దేశ్యము

జిన్నాగారి ఆక్షేపణ

నవంబరు ౩ వ తేదీన అరబిక్ కాలేజి విద్యార్థుల సంఘముతరఫున ఇవాళ జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు, "బ్రిటిషు ప్రభుత్వముతో పోరాటములో కాంగ్రెసు ఉద్దేశ్యము ఏమిటి? అని జిన్నా గారు అడిగిరి-

ప్రశ్నకు తామే జవాబును వివరముగా నిచ్చుచు ఒన్నాగారిట్లనిరి – "హిందువులు, కాంగ్రెసు ఈదేశప్రజల స్వాతంత్ర్యానికొరకు పోరాడుచున్నారనేమాటను నేను అంగీకరింపజాలను" అని జిన్నా గారనిరి "వారు శాసనోల్లంఘనోద్యమము ఎందుకు ప్రారంభించినది మనకు తెలుసును బ్రిటిషుప్రభుత్వానికి తెలుసును ఇండియా ప్రజలకు కాంగ్రెసుఒక్కటే సరియైన ప్రతినిధిసంస్థయని గుర్తించుటకు బ్రిటిషు ప్రభుత్వమును బలవంతపరచుటకే కాంగ్రెసు కోరుచున్నది. మాతో సమాధానము నకురండు, మేము మీన్నేహితులము. ఈదేశములో మీఆధిపత్యమును నిలబెట్టుటకై మేముకోరుచున్నాము మాతోషరతులుపెట్టుకొండి ముసల్మానులను ఇతరఅల్పసంఖ్యాకులను లెక్కచేయకండి"అని కాంగ్రెసు అనుచున్నది గాంధీగారితో మాట్లాడివచ్చిన తర్వాత ముసల్మానులకును ఇతరకాంగ్రెసేతరులకును తమత్రోవలో అడ్డంకులుకల్పించవద్దని బూలాభాయిదేశాయిగారు విజ్ఞప్తి చేసిరట వారు చెప్పినదానికర్థము ఎమనగా "కాంగ్రెసు"తనకు తోచినవిధముగా పోరాడనీయండి"అనియే బూలాభాయిదేశాయి, అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు కాంగ్రెసు హైకమాండు సభ్యుడు బ్రిటిషుప్రభుత్వముతో పోరాటంలో కాంగ్రెసు ఉద్దేశ్యము ఏమిటో తెలపవలసినదని నేను అడిగినప్పుడు తమకు సాధ్యమైనంత యెక్కువ ఒత్తిడిని బ్రిటిషుప్రభుత్వముపై కలిగించి, వారినిబలవంతపెట్టి మమ్ములనుజారవిడిచి తోడేళ్ళకు వేయుటమే కాంగ్రెసుఉద్దేశ్యమని మా భావము– అది కాంగ్రెసుపోరాటపు ఉద్దేశము– ఎందుకు ఈ ఉద్దేశ్యపూర్వవిధానమును అనుసరించవలెనని వారిని మేము అడుగుచున్నాము–మేము ఎట్లు మోసపోగలము?

రుమేనియాలో రాజకీయ ఖైదీల దుర్గతి

తుపాకులతో కాల్చిచంపుట

పూర్వము రుమేనియాప్రధానిగనుండినట్టి జ. రల్ ఆర్గెసియాను, పూర్వము రుమేనియా మంత్రులలో నొకరుగనుండిన మారినెస్కు గారు మరి ఇంకమంది రుమేనియా రాజకీయఖైదీలు నవంబరు ౨౭వ తేదిరాత్రి ౧౧గంటలకు జిలావిలో జెయిలులో తుపాకులతో కాల్చి చంపబడిరి కిరోంగా గారి కమెపబ్లిప్రచారము క్రింద గిరుస్తుగారు అరెస్టు చేయబడినారు

ఫ్రెంచిరాష్ట్రము జర్మనీలో చేర్చబడినది

యుద్ధంలో జర్మనులు ఆక్రమించుకొన్న ఫ్రెంచి ఖైదీలను వదలుచో అల్సేసులోరెయిను ప్రాంతముల ఫ్రెంచి రాష్ట్రమును జర్మనీకి ఇచ్చివేసినట్లు జర్మను ప్రముఖులతో సంభాషించుచు గాను ఇప్పటి ఫ్రెంచిప్రభుత్వ విదేశాంగమంత్రి లవల్ గారు చెప్పినట్లు పోవుచున్నారని నవంబరు ౧౪ తేదీన లండను నుండి వచ్చిన ఒకవార్తలో నుండెను అతేదీ ఫ్రాన్సుకొకముందే లోరెయినును జర్మనీలో చేర్చినట్లుకూడ వార్తవచ్చినది

లోరెయినునుండి ఫ్రెంచిజనులను పంపించివేయవలసిన అవసరమును సార్ బ్యూకెన్ లో జర్మను గాలీపర్ అగు బుర్క్‌గారు నవంబరు ౧౪ తేదీ వివరించిరి లోరెయిను పూర్వము జర్మనీలోనిదియు అదియిపుడు మరల జర్మనీలో చేర్చబడుట వల్ల జర్మనీకి పోయిన యుద్ధములో చేయబడిన అన్యాయాలలో ఒకటి తొలగించబడినదనియు, వారుచెప్పిరి ఈ కొలముందు లోరెయినును సారురాష్ట్రమును కలిపి "వెస్టుమార్కు" అని వ్యవహరించవలెనని హిట్లరు గారికోరికయని చెప్పిరి– అందుచేత ఈ లోరెయినుకై మరలపోరాటము ఉదయించకుండునట్లు లోరెయినునుండి ఫ్రెంచిజనులను పంపివేయుటయని బుర్క్‌గారు తెలిపినారు

బహుభార్యల పద్ధతి నిషేధము

అఖిల భారత మహిళామండలి తీర్మానములు

అఖిల భారత మహిళామండలి ముఖ్య నేషనల్ ౯౦లు నవంబరు ౨౯వ తేదీ సాయంకాలము ఢిల్లీలో సమావేశమై యీక్రిందితీర్మానములనామోదించెను

బహుభార్యలను వివాహమాడరాదనినిషేధించుటకు శాసనము ఉండవలెను

ఒకభార్యయుండగా యింకొకభార్యను వివాహమాడినయెడల మొదటిభార్యవిడాకులు పుచ్చుకొనుటకు అధికారము, హక్కు ఉండవలెను

వివాహముల రిజిస్ట్రేషను

దేశములో జరిగే వివాహములన్నియు రిజిష్టరుచేయబడవలెను పురపాలకసంఘములు యీపనిని అప్పగింపవలెను

హిందూ శాసనమందు స్త్రీలకు సంబంధించిన వివాహనియమములు, వివాహ సంబంధ, విచ్ఛేద నియమములు, వారసత్వపు నియమములు సరిగా లేవు గనుకవాటనిసవరించుటకు ఇండియా ప్రభుత్వమువారొక కమిటీనిఏర్పాటు చేయవలెను ఆ కమిటీలో చాలినంతమంది స్త్రీలుండవలెను

ప్రతిగ్రామానికి వైద్యసహాయము లభించునట్లుగా ఏర్పాటు చేయవలెను ప్రతిగ్రామములో వైద్యశాలను ఒకనర్సు ఉండవలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికి సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతి౧౦కి 5 నంతు ముందుగా చెల్లింపవలయును రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును

(3) తరువాతి బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తమును దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలో గాకొన్న వారిసౌకర్యాను సారముచెల్లింపవలయును

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపబడిన మొత్తములపై బ్యాంకువారు సాలుకు 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత – బాండ్లు యియ్యబడును

(6) బాండుమొత్తము పూర్తిగా చెల్లింపని యెడల ప్రతిశతి 2 1/2 – తగ్గిపోయి, బాండు యివ్వబడినతేదినుండి సరియైనవడ్డి చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే బాండ్లు కొనదలచినవారు తమ బాండును వారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియునుకిహోల్డు లేకుండచేయుచ్చి గానిపైని బ్యాంకు చెల్లించవలసినపైకము పట్టుకొని మిగతపైకము నిత్తురు

హైదరాబాదు–దక్కన్ 28—8—40

మేనేజరు

కే. జే., వికాజీ

గాంధి మహాత్ముని కాంగ్రెసుఅధ్యక్షుని సంభాషణ

కాంగ్రెసుఅధ్యక్షులగు మౌలానా అబుల్‌కలాం ఆజాదు గారు నవంబరు ౩౦ వ తేదిన ఉదయము సేవాగ్రామములో గాంధిమహాత్మునితో రెండుగంటలకుపైగా సంభాషించిరి అక్కడినుండి వర్ధాకువచ్చి పూర్వపు అస్సాం రాష్ట్రప్రధానియగు బార్డోలాయిగారితోను, అస్సాంశాసనసభాసభ్యులతోను మాట్లాడిరి. మరల అజాదుగారు మధ్యాహ్నము సేవాగ్రామములో గాంధిగారితో అస్సాంరాష్ట్రసత్యాగ్రహమును గురించి చర్చించిరి చర్చానంతరము ఆజాదుగారిని పత్రికా విలేఖరులు విచారించగా వారుఅస్సాంలోని శాసనసభాసభ్యులును, అఖిలభారతకాంగ్రెసు పరిషత్తుసభ్యులగు అస్సామీయులును సత్యాగ్రహముచేయుటకు అనుమతియొసగబడినదనియు, గాంధిమహాత్మునితో ఇతరవిషయాలను గూర్చినచర్చ పూర్తికాలేదనియుచెప్పిరి

బార్డోలాయిగారినడుగగా డిసంబరు ౨ వ వారములోగా అస్సాంరాష్ట్రములో సత్యాగ్రహము ప్రారంభించబడగలదనిరి కార్యక్రమవివరాలు ఇకముందు నిర్ణయించబడుననిరి

—

ఫ్రెంచిరాష్ట్రమునుండి ఫ్రెంచిజనులను తరిమివేయుట

ఫ్రాన్సులో నిలాకెయుక్తరాష్ట్రమునుండి జర్మనులచే తరిమివేయబడిన ౭౦౦౦౦ మంది ఫ్రెంచిజనుల దుస్థితినిగురించి ఇప్పటి ఫ్రెంచిప్రధాని మార్షల్ పెటెయిన్ గారు నవంబరు 30 వ తేదిన ఫ్రెంచిప్రభుత్వస్థానమగు "విషీనగరమునుండి రేడియోలో అతిశయముగా ఉపన్యసించినారు. ఆజనులను తమఆస్తిపాస్తులనంతయు వదలిరావలసివచ్చెను ప్రభుత్వమువారు తమచేతనైనదంతయు చేయగలరని పెటెయినుగారుచెప్పి, "మరదృష్టులగు మనసోదరదేశభక్తులపక్షమున చేయబడెడి అట్టిప్రయత్నాలఫలితముగా మనముఇప్పటికంటె మంచిస్థితికి ఐకమత్యముతో రాగలుగుదుము"

ఇండియా టప్పా ఛార్జీల హెచ్చింపు

—

౧౯౪౦ డిసంబరు ౧వ తేదినాటినుండి ఇండియాలో ఎక్కడికిగాని వ్రాసే కవరులఛార్జి మొదటి ఒకతులంబరువుకు ౧అణానుండి ౧౹అణాకు హెచ్చించబడినది- తర్వాత అదనపు బరువుకు తులంగకి అరపావులా వంతునే యుండును- ప్రతిసాధారణమైన తంతికి పూర్వంవిధించే ఛార్జీపై ఒకఅణా అదనంగా తీసుకోబడును- ప్రతి అక్షరంటు టెలిగ్రాంపై రెండణాలు అదనంగా తీసికోబడును పత్రికలకుపంపే టెలిగ్రాములమీదను, అభినందనాలుతెలిపే టెలిగ్రాముల మీదను ఇదేవిధంగా ఎక్కువ ఛార్జీ వసూలుచేయబడును.

—

కెనడామీదుగా అలాస్కాకు పోవు మార్గము

—

బ్రిటనుకు నౌకలిచ్చి అమెరికా తీసికొనే సంకల్పము!

—

బ్రిటనుకు కావలసిన మరికొన్ని యుద్ధనౌకలిచ్చి వాటికిబదులుగా అమెరికా కెనడామీదుగా అలాస్కాకు పోవు మార్గమును తీసికొనవచ్చునని అమెరికాలో కొందరు అనధికారులు సూచించుచున్నారు- అమెరికావారిసేనలు అలాస్కాలోనుండును- వాటికి దూరభారమైన సముద్రమార్గంమీదుగా ఆ సేనలకు కావలసినసామగ్రిని, సహాయమునకు కావలసిన అదనపు సేనలను పంపించవలసిన అవసరము ఏర్పాటు చేసికొన్నచో తప్పగలదని అమెరికా సైనికాధికారులు బహుకాలముగా సూచించుచునే యున్నారు ఇచ్చుటకు అమెరికాకు నవంబరు ౧వ తేదినాటికి ౧౫౯ డిస్ట్రాయరులుండెను-ఇప్పుడు పదిరోజుల కొకటిచొంతున క్రొత్తవి తయారగుచునే యున్నవి.

—

జ్వర పీడితులకు నూతన నమ్మకము

ప్రఖ్యాతిగాంచిన ఆహారపానీయపు మాలమనపథ్యపు సంశయము తొలగించబడినది

కేవలమునిస్సత్తులగుట జ్వరముయొక్క ఫలికము. పోగొట్టుకొన్నశక్తిని సంపాదించలేమనిరోగులు. ఈ అశక్తతే ఒక్కొకవ్యాధి దీనికివిషమే కారణమనియు డాక్టర్లు చెప్పుదురు

జ్వరప్రవిషము రక్తములోకలసి అతివేగముగ నరములలోకండరములలో ప్రవేశించివాటిని నీరసముగాచేయును స్వల్పదినములలోజీర్ణశక్తి తగ్గుటచే ఏఘనపదార్థమును తీసుకొనలేరు.

సత్తువనిచ్చు ఆహారమును తీసుకొనునట్లు రోగిని ప్రోత్సహించిన ఈజ్వరబాధ చాలవరకు తగ్గించవచ్చును. శక్తివిహీనమైన దేహమునకు తిరిగి శక్తిని చేకూర్చుటకు కావలసిన సత్తువనిచ్చు పదార్థము హార్లిక్సు వంటున్నది ఇది జీర్ణశక్తికి ఏలాంటి హానికలుగచేయును తేర్గడకాలముతగ్గించును. సులభముగా జీర్ణమగును గనుక చాలమట్టుకు అన్ని అస్పత్రులయందు జ్వరబాధలకు ఇచ్చుఏర్పాట్లు చేసినారు.

—

పత్రికలకు [illegible] నిర్బంధాలు

పత్రికా ప్రతినిధుల కేంద్రసలహా సంఘసమావేశము

జెయిళ్ళలో ఖైదీల నిరశనదీక్షలసంగతులను ప్రకటించరాదని బెంగాలుప్రభుత్వము పత్రికలకు ఆజ్ఞగావించినది, బెంగాలురాష్ట్రములో పత్రికా ప్రతినిధులసలహాసంఘాన్ని ఏర్పాటుచేయకముందే ఇట్టి ఆజ్ఞ చేయనున్నటువల్ల రాష్ట్రీయపత్రికాప్రతినిధుల సలహాసంఘమువారి సలహాకనుగొనకముందే పత్రికలకు నిర్బంధమును విధించినట్లయినది ఇది ఇండియాప్రభుత్వమువారికిని ఢిల్లీలో జరిగిన సంపాదకులమహాసభ [illegible] విరుద్ధం కావాలని "హిందూస్థాన్ టైమ్సు" పత్రిక సంపాదకీయములో ఆక్షేపణచేయుచున్నది. మరియు బెంగాలుప్రభుత్వాజ్ఞ వారి [illegible] తెలియజేయుచున్నది కొన్ని సంగతులను ప్రకటించరాదని ఆజ్ఞాపించుటకు రాష్ట్రీయప్రభుత్వములకు స్వాతంత్ర్యమున్నదో ప్రభుత్వాధికారులకు పత్రికలవారలకును సామరస్యముండుటవల్లనే యగును ఇదేవిధంగా సంయుక్తరాష్ట్రములో కూడ పత్రికలప్రతినిధుల సలహాసంఘము ఏర్పాటు చేయబడకముందే 'నేషనల్ హెరాల్డు' అనుపత్రికనుండి రూ 3000ల ధరావత్తును ప్రభుత్వము అడుగుటకూడ ఒడంబడికకు విరుద్ధమని 'హిందూస్థాన్ టైమ్సు' సంపాదకీయములో ఆక్షేపించబడినది.

అత్యవసర సమావేశము

పైనజెప్పిన రెండుఆక్షేపణీయాంశములనుగూర్చి ఆలోచించుటకై నవంబరు ౨౯వ తేదిన క్రొత్తఢిల్లీలో స్టేట్సుమెన్ పత్రికయొక్క ఆఫీసులో మధ్యాహ్నము 3 గంటలవేళ పత్రికాప్రతినిధుల కేంద్రసలహాసంఘము సమావేశపరచబడినది అఖిలభారతసంపాదక మహాసభాస్థాయిసంఘసమావేశకర్తయగు జె. యన్. సాహినిగారు బెంగాలుప్రభుత్వచర్యయు, సంయుక్తరాష్ట్రప్రభుత్వచర్యయు ఇండియాప్రభుత్వముతో పత్రికాసంపాదక మహాసభవారలుకొన్న ఏర్పాటులకు విఘాతకరములనివివరించిరి సభ్యులు రాష్ట్రాలలో పత్రికాప్రతినిధుల సలహాసంఘములను సమావేశపరచేవారి కర్తవ్యమును తెలిపెదమనిరి,

దేశరక్షణ నియమాల క్రింద చర్యలు

అలహాబాదు నగరకాంగ్రెసుసంఘ కార్యదర్శులలోనొకరగు షఫీవాన్ గారు అలహాబాదు జిల్లాలోని ఒక గ్రామములో ఇటీవల ఇచ్చినఒక ఉపన్యాససందర్భములో ౧సంవత్సరము కఠినశిక్షయు, ౧౦౦రూ జుర్మానాచెల్లించనిచో మరిమూడునెలల శిక్షయు విధించబడిరి

జవహర్లాల్ నెహ్రూగారు గోరఖ్పూరులో ఇచ్చిన ఉపన్యాసమును అచ్చుకొట్టినకాగితములను నవంబరు ౨౭వ తేదిన పంచినందుకై నెల్లూరులో ముగ్గురు అరెస్టుచేయబడిరి వారిలో చేరికోటసుబ్బయ్య, అనుఅయన నెల్లూరుతాలూకా కాంగ్రెసు సంయుక్తకార్యదర్శి తక్కెళ్ళపల్లి సుబ్బయ్య, నరసింహాఅనువారలు [illegible] నవంబరు ౨౭వ తేదిన కాగితాలనే పంచినందుకై అరెస్టుచేయబడిన చొక్కా సుబ్బయ్యకు ౨౮వ తేదిన ౧౮ నెలల కఠిన కారాగారవాస శిక్షవిధించబడెను

దండపాడువాస్తవ్యుడగు యన్. నాగేశ్వరరావు గారు దేశరక్షణనియమాలక్రింద నిర్బంధములో [illegible] వెంకటాచారిగారిని తన యింటిలోనుంచుకొనిన నేరమునకై ఆరునెలలకఠినకారాగారవాసశిక్ష విధించబడెను

నేషనల్ హెరాల్డు పత్రికనుండిధరావతు

"నేషనల్ హెరాల్డు" అనుపత్రికనుండి సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారు ధరావతు కోరినందున, అగ్రివాము తెలుపుటకై ఒకమీద సంపాదకీయములు వ్రాయుటకుండుటకై అపత్రికవారునిర్ణయించినారు భారతప్రభుత్వమువారు ఢిల్లీలో ఇటీవలజరిగిన సంపాదకుల సభవారునుకలిసిఅను కొన్న ఏర్పాటుకు విరుద్ధముగ సంపాదకుల సహాయక స్థాయిసంఘమువారి సలహాకనుగొనక సంయుక్త రాష్ట్రములోయింకను రాష్ట్రీయసలహాసంఘమును ఏర్పాటు చేయుటకు పూర్వమే యిట్టిచర్యను గైకొనుటఆక్షేపణీయమని నేషనల్ హెరాల్డుఅనుచున్నది

తాయిలాండు యుద్ధము

తాయిలాండుసేనలు ఫ్రెంచి ఇండోచైనాలో [illegible] కాంబోడియా రాష్ట్రముపై దాడిచేసినవి [illegible] సేనలు సరిహద్దు [illegible] ఫ్రెంచి వారు [illegible] తాయిలాండుసేనలు మరలు [illegible] ప్రయోగించినవి ఇండోచైనా నుండి ఫ్రెంచివిమానాలువచ్చి తాయిలాండుయొక్క తూర్పుసరిహద్దులో కొంతభాగముపై నవంబరు ౨౭వ తేదిన ఉదయం బాంబులు వేసి కొందరు తాయిలాండుసైనికులను [illegible] నవంబరు ౨౮వ తేది ఉదయం ఫ్రెంచివిమానాలు తాయిలాండులో నాఖోన్పానోంపై వేగిరి, అక్కడ క్రిందనుండే విమానాలమీద బాంబులువేసెను క్రిందినుండి విమానాలులేచి ఎదుర్కొనినపుడు కూడ ఫ్రెంచివిమానాలు క్రిందపడినవి

కౌలు స్థలాలలో అమెరికా ఓడలు, విమానాలు

అమెరికా బ్రిటనునుండి దీర్ఘకాలపుకౌలుగా పుచ్చుకొన్న స్థలాలలో నౌకా స్థావరాలను విమానకేంద్రాలను స్థాపించుటకై కాంగ్రెసువారు ౫ కోట్లడాలర్లను ఖర్చుచేయుటకై నిర్ణయించినారు' ఇంతవరకు ఉపయోగించక యుంచినట్టి బాంబరు విమానాలదళమిప్పు డుపయోగములో పెట్టబడును. ఇంతవరకు పరిశోధించబడని వానిని చాలవరకు పరిశోధించుటకు సిద్ధముగానుండవలెనని కోరబడినారు. న్యూయార్కునుండియు, న్యూజెర్సీనుండియు ఇంతవరకు నావకబడని నౌకాదళములు కొన్ని "జునామాకే నాలు" ఆనే సంధి సమీపంలో పనికై ఆజ్ఞాపించబడినవి.

సంవత్సరము చందా
౬ హాలీ రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండియాలో
సంII చందా
౫-౮-౦ కల్దారు
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 Hyderabad-Dn. Thursday 5 December 1940 Number 59

కాంగ్రెసు సత్యాగ్రహము

సంయుక్తరాష్ట్రపు అసెంబ్లీ సభ్యురాలగు రాణీ లక్ష్మీబాయిగారు లక్నో జిల్లాలో సూరజ్ యాగంజ్‌లో నవంబరు ౨౯వ తేది అరెస్టుచేయబడిరి.

మధ్యరాష్ట్రాల అసెంబ్లీ అధ్యక్షుడు జి. ఎస్. గుప్తగారు నవంబరు ౨౯వ తేదిన అరెస్టుచేయబడిరి. వీరికి ౧సంII ము కఠినశిక్ష విధింపబడెను.

సర్దారు వల్లభభాయిపటేలుకుమారుడైన మణిబెన్ పటేలుగారు ౯నెలల విడిశిక్షను విధింపబడిరి

శిక్ష లేని ఖైదు

మధ్యరాష్ట్రపు వెనుకటి ప్రధాన మంత్రియైన పండిత శుక్లాగారిని విచారణలేకుండా ౧సం ము ఖైదులో నుంచుటకు మధ్యరాష్ట్ర ప్రభుత్వము వారు ఆజ్ఞ జేసిరి

వి. వి. గిరిగారి సత్యాగ్రహము

మద్రాసు వెనుకటి కార్మిక మంత్రియైన వి. వి. గిరిగారు మద్రాసులో ప్రకాశము రోడ్డుయందు నవంబరు౨౦వతేదిన సత్యాగ్రహముచేసిరి. తక్షణము వారు అరెస్టుచేయబడిరి

గిరిగారి అభియోగమును ఎగ్మూరు కోర్టులో చీఫ్ మేజస్ట్రేటుగారు విచారించిరి కోర్టులో గిరిగారికి కూర్చుండుటకు పీఠమునిచ్చిరి. చాలమంది విచారణజూచుటకై వచ్చియుండిరి

సాక్షి యుద్ధప్రతికూలముగా [illegible] చెప్పెను. గిరిగారు సాక్షిని అడ్డుప్రశ్నలు వేయుటకుగాని యేదియైన ప్రకటనజేయుటకుగాని యిష్టపడలేదు. మేజస్ట్రేటుగారు, గిరిగారు యుద్ధప్రతికూలముగా [illegible] నేరముజేసిరని [illegible] అడిగినప్రశ్నకు గిరిగారు తాను యాజీవ [illegible] మంత్రిననియు, బారిష్టరుననియు సమాధానము చెప్పిరి.

కోర్టు:- వయస్సు?

గిరి:- [illegible]

కోర్టు- అట్లయితే మీరు యుక్తవయస్కులు, మేజస్ట్రేటుగారు గిరికి, ౧౨ మాసముల [illegible] విధించిరి

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యుడు శాసనసభ్యుడైన అళఘారిగారు దేశరక్షణ నియమాల్ క్రిందనవంబరు౨౦వతేదినాడు ఢిల్లీయందు అరెస్టు చేయబడి, ఢిల్లీ సెంట్రలు జైలులో యుంచబడిరి.

బొంబాయి అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శియైన శానిలాల్ షాగారు నవంబరు ౨౦వ తేదినాడు ఘాటుకోపరు అరెస్టు చేయబడిరి

సరోజినీ దేవి, భూలాభాయిదేశాయి గార్ల అరెస్టు

శ్రీమతి సరోజినీదేవి, భూలాభాయి దేశాయిగార్లు బొంబాయి లెజస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులైన మంగల్‌దాసు పక్వాసగారు, ఎస్ కె [illegible] లు, అడ్వకేట్లు, రతిలాల్ గాంధీ గార్లు డిసంబరు ౧వ తేదిన బొంబాయిలో అరెస్టుచేయబడిరి

సంయుక్తరాష్ట్రాల విద్యాశాఖ మంత్రిగా యుండిన సంపూర్ణానంద్‌గారు కాశీయందు నవంబరు ౨౯వ తేదినాడు అరెస్టుచేయబడిరి

శాసనసభ్యులైన సేట్ గోవిందదాసు గారు జబ్బల్‌పూరుయందు డిశంబరు ౧వతేదిన అరెస్టు చేయబడిరి

శంకర్‌రావు దేవుగారి అరెస్టు

కాంగ్రెసు కార్యసంఘసభ్యులైన శంకర్‌రావుదేవుగారు డిశంబరు ౧౨వతేదినాడు పూనాయందు అరెస్టుజేయబడిరి

శాసనసభ్యులైన దీనదయాల్ కన్నకి గారు డిశంబరు ౨వతేదినాడు [illegible] గ్రామమున అరెస్టు చేయబడిరి

కలకత్తాలో సత్యాగ్రహము

కలకత్తాలో మొట్టమొదట డిసంబరు ౨వతేదిన అ భా కాం క. సభ్యులైన సీతారామ్‌సాక్షరియాగారు యుద్ధప్రతికూలముగా కేకలువేయుచు సత్యాగ్రహము ప్రారంభించిరి తరువాత అ భా కాం క. సభ్యులైన పండిత్ జీవన్‌లాల్‌గారు సత్యాగ్రహముజేసిరి.

మహాత్మాగాంధిగారి ప్రణాళిక ప్రకారము బెంగాలులోని కౌన్సిలుసభ్యు[illegible]. అ భా కాం క సభ్యులు డిసంబరు ౯వ తేదిన సత్యాగ్రహము చేయుదురు మహాత్ముడు సత్యాగ్రహ నిబంధనల యందు కఠినతవహించియుండెను సత్యాగ్రహులు, సత్యాగ్రహము జేయుటకు మూడురోజుల ముందు ప్రభుత్వమునకు నోటీసు యివ్వవలెనని ముందు నోటీసులో సత్యాగ్రహము చేయుచోటు కాలము తెలియబర్చవలయుననియు యుద్ధవ్యతిరేకముగా కేకలుమాత్రమే వేయవలయుననియు [illegible] ను నూలువడకుటకు యొకరు నేర్చుకొన యిష్టపడుమరోవారికే సత్యాగ్రహములో పాల్గొనుటకు తగినవారనుని నిబంధన గలదు

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడైన సత్యమూర్తిగారు డిసంబరు ౧౦తేది దరిదాపుగా సత్యాగ్రహము చేయుదురనియు, తేదినిర్ణయించి ప్రభుత్వమునకు తెల్పుదురని యునైటెడ్ ప్రెస్సువార్త తెలుపుచున్నది

మద్రాసు మాజీ ప్రధాని అరెస్టు

మద్రాసు మాజీ ప్రధానియైన రాజగోపాలాచార్యులు గారు యుద్ధప్రతికూలముగ బొబులు ప్రాయుటద్వారా సత్యాగ్రహముచేసిరి డిసంబరు ౩వ తేదిన వారు అరెస్టు చేయబడిరి. ఎగ్మూరు పోలీసుకోర్టుయందు విచారింపబడి ౧ సం విడిశిక్షను విధింపబడిరి వీరికి ఎ తరగతి యిచ్చిరి

బహిరంగసూచన

ఇందువలన సమస్తజనులకు సానందపూర్వకముగ తెలియపరచునదేమనగా నైజాంరాజ్యమునకుగాను యిసర్వు బీ. ప్రాణజీవన వ్యాస అండుకంపెనీ సికింద్రాబాదువారిని మాయొక్క [illegible] నియమించియున్నాము. కావున సేమరు వారి దగ్గరనుండి [illegible] ఆయుర్వేదిక్ [illegible] మధములను గొని లాభముపొందగలరని ప్రార్థన

ఇట్లు
మేనేజర్
ఇండియా ఆయుర్వేదిక్ ఫార్మసీ
[illegible] రోడు, అహమదాబాదు

నిజాంరాష్ట్రమందు ఏజంట్లు కావలెను.

బి. ప్రాణజీవన్ వ్యాస్ అండుకో
3199 పాత జైలురోడ్డు సికింద్రాబాదు, [దక్షిణ నిజామాబాదు]

చీకటి

(అడివి బాపిరాజుగారు)

౧
రూపాలు, రంగులూ,
మాపులూ, సోయగాలు,
అందములూ, హద్దులూ,
ఆద్యాలు, అంతాలు,
నీలోన శేపూ,
నీలోన కాపూ
స్వప్నఖని, కౌంతమయి!
సర్వమయి ఏకాంగి!
చీకటీ! చీకటీ!

౨
నీ మనసులో పెరుగు
నిఖిల గోప్యాలంట,
నీ నవ్వులో విరుగు
నిఖిల స్పష్టతలంట,
సకల సౌందర్యాలు
సర్వ విశ్వతాతైన
నీ లోన శేపూ,
నీ లోన కాపూ,
శాంతిమయి తామసీ!
దాంతిమయి ఓజసీ!
చీకటీ! చీకటీ!

౩
గోవాయు గానమూ,
ఘూక [illegible] స్వనము,
చీరువా కిరకిరము,
సింహ ఘర్జా ఘోష
నీ నిశ్చలత పలుకు,
నీ నిర్మలత పెంగు,
ఆర్ద్ర మహాంగినీ!
పణ్య శోభాంగినీ!
చీకటీ! చీకటీ!

౪
పూరి గుడిసెల ఏన్ను,
తూగుటుయ్యల ఊగ్ను,
పట్టురాణీ పాట
[illegible] (పట్టు) గిరి
నీ గొంతులో బలుకు,
నీ పెదవిలో మెరుగ,
సర్వరస వల్లరీ!
సర్వ [illegible]!
చీకటీ! చీకటీ!

౫
వికలాశయుని శోక
వీతపథ భయ హృదయు,
అవమాన భగ్నబల,
ఆత్మసంవేదనుని
ఒడిలోన తాల్చుతూ,
వక్షాన కరుణ తూ,
కోకొట్ట నల్లరిడి
జోల పాడే తల్లి
ప్రేమమయి పార్వతీ!
వ్యోమమయి, సుందరీ!
చీకటీ!

యుద్ధవార్తలు

ఇటలీ గ్రీసుల యుద్ధములో గ్రీకుసేనలు ఆక్రమించినా [illegible] ఉత్తరదిశగా యున్న గావిదా [illegible] ప్రాన్సులోనున్న ఆర్జియము తైన ముఖ్యస్థలము ఆను పట్టుకొనుచుచేయుచున్నవి డిసంబరు ౧వతేదిన టక యుగోస్లావ్ సరిహద్దుకు కొన్నిగజాల [illegible] లోనుండే మొనిస్టర్ కాంట్ కొండను [illegible] సంపద్దనుద్ధస్థానములను గ్రీకులు స్వాధీనపరచుకొన్నాడు బూగాడ్సెస్ లో గ్రీకులు ప్రవేశించిరి.

ఇటాలీ సుమద్రిక దా సరస్సు, పోగ్రా పెక్కు సమీపంలో ఎత్తైనకొండలపై గ్రొత్త స్థానాలను ఏర్పరచుకొని అక్కడినేనలపై గ్రీసు [illegible] నా తుముల యుద్ధము జరిగెను

జపాను

జపానువారు ఉత్తర చైనాలో ఏర్పరచియున్న ప్రభుత్వంతో నవంబరు ౩౦వ తేదిన ఒక ఒడంబడికను చేసికొన్నారు ఆ భాగంలో వాఙ్ చింగ్ వీగారి ప్రభుత్వమే ప్రభుత్వమని జపానువారు ఒప్పుకొన్నట్లు ఒడంబడికలో గలదు కమ్యూనిజాన్ని ఆ భాగంలో నిలవనీయకుండా పోరాడుటకు జపానుసేన యుంచబడుననియు, చైనాలో కొన్ని కోట్లలో జపాను నౌకాదళము యుంచబడుననియు, ఈ నౌకాదళాలుంచే విషయంలో సంగతులు మున్ముందు ఆలోచింపబడి నిర్ణయించుకొనవచ్చుననియు, చైనాలో జపానీయులు నివాసముండి వ్యాపారాలు చేసికొనవచ్చుననియు ఒడంబడికలో చెప్పబడినది

అమెరికా సంయుక్త రాజ్య ప్రభుత్వంవారు చంకైషేకుగారి ప్రభుత్వాన్ని ప్రధానప్రభుత్వంగా భావింతురేకాని, వాఙ్ చింగ్ వీగారి ప్రభుత్వము సహించరని అమెరికా స్టేట్ సెక్రెటరీగారు చెప్పినారు. బ్రిటిషువారుకూడ ఇట్లే చేయుగలరు. ఈలోగా అమెరికావారు చైనాకు ౧౦కోట్ల డాలర్లు అప్పిచ్చుటకు ఒప్పుకొన్నారు. చైనా విదేశాంగమంత్రి వాఙ్ చుంగ్‌హుయి ప్రభుత్వముచే గౌరవించువారు చైనాశత్రువులని ఇతరరాజ్యాలకు తెలిపినారు

జపానువారు ఈస్టిండీస్ దీవులలోనుండి కోరిన వస్తువులలో మూడవవంతు మాత్రమే లభించునట్లున్నది. అదిఏమనగా చమురుదానికైన ఈస్టిండీస్‌వారి నావాల్యులు చెల్లించి జపానువారి సొంత ఓడలలో అనుమతి తీసికొనిపోవలెనివట.

థాయిలాండు

థాయిలాండు ఇండోచైనాల యుద్ధరంగమువద్ద ఫ్రెంచివిమానాలు థాయిలాండువారి మైనిక రహస్యాలను కనుగొనుటకై నవంబరు ౨౯వ తేదినాగా నాటిలో నాలుగు దండ్రోయ యెగిరినవి. దురల యిట్టి యుద్ధము డిసంబరు ౧ వ తేదిన జరిగెను. ఇదే సరిహద్దులో పెకొంకు ఆ సేనలో ఒక ఫ్రెంచిదళముయు థాయిలాండు సేనలు పట్టుకొనెను ఇంతవరకు రాయబారములు జరుపుచేయుచున్నవి కాని యిప్పుడు మరల శత్రుతయు ప్రాలవారికి రాయబారాలేవో జరుగుచున్నట్లుగ వార్తవచ్చినది.

Printed and Published by. G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn Editor- S. Prathapa Reddy B. A B.L